


2వ పేజీలో..

# పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను నివారించవచ్చు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 11: పరిశుభ్రతతోనే టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజలు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

**సమస్యల పరిష్కారం వైపు అడుగులు**

**ప్రజల నుంచి విశేష స్పందన**

**ప్రతి గురువారం తన చాంబర్‌లో ఆర్జీల స్వీకరణ**

**పాలనలలో మరింత పారదర్శకంగా ముందుకు**

భువనగిరి, ప్రభాతవార్త : జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కలెక్టర్ ఎం.హనుమంతరావు వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో మాత్రమే ప్రజలకు సమస్యలు వివరించుకునే అవకాశం ఉండేది. కానీ ఆ కార్యక్రమంలో ఎక్కువమంది బాధితులకు కలెక్టర్ ఎదుట నేరుగా సమస్య చెప్పే అవకాశం లేకపోవడంతో, సమస్యలు పరిష్కారం కాని స్థితిలో పేరుకుపోతున్నాయని గుర్తించారు.దీని పరిష్కారంగా కలెక్టర్ ప్రయోగాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి తన ఛాంబర్లోనే నేరుగా ఆర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2 లో..




# నిరుద్యోగుల్లో.. నిరాశ

## నిలిచిన రాజీవ్ యువ వికాస పథకం

**రుణాల మంజూరుకు ఎదురుచూపులు**

**నిధులు కేటాయిస్తేనే పథకం ముందుకు**

**మార్గదర్శకాలు రాలేదంటున్న అధికారులు**

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. చదువుకునే వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుంది. చదువుకున్న వారందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలంటే ఏ ప్రభుత్వానికి సాధ్యపడదు. కొందరు నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలో సైతం ఉద్యోగాలు పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. మరి కొందరు ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా ఉపాధి అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం కూడా కష్టంగానే ఉంది. కోచింగ్ లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని కోచింగ్ తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుద్యోగులు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు పొందుతూ మరికొందరు ఉపాధి అవకాశాలను ఉపయోగించుకుంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. కొందరు తమ కులవృత్తులను నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని నిరుద్యోగులు ఆర్థిక పురోగతి సాధించాలని దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ పలు కారణాలతో పథకం అమలు నిలిపివేసింది. దీంతో నిరుద్యోగులు నిరాశకు గురయ్యారు. రుణాలను తీసుకొని ఏదో ఒక వ్యాపారం చేసుకోవాలని అనుకున్న నిరుద్యోగులు నిరుద్యోగులు నీరసపడ్డారు. అర్హులైన యువకులందరికీ రుణాలు అందజేస్తామని ప్రభుత్వము దరఖాస్తులను స్వీకరించి అన్ని ఏర్పాట్లు చేసి అకస్మాత్తుగా పథక అమలు నిలిపివేసింది.



2 లో..



2వ పేజీలో..

# ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి గ్రామంలో మొత్తం

# నిరుద్యోగుల్లో నిరాశ

**(మొదటి పేజీ తరువాయి..)**

దీంతో రుణాలపై ఆశలు వదులుకున్నారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్లకు 50 వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు రాయితీపై రుణాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తులను కూడా స్వీకరించారు. అర్హులను గుర్తించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అర్హులైన వారందరికీ రుణాలను అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆకస్మాత్తుగా కార్యక్రమాలను వాయిదా వేసింది. రుణాలు పొందవచ్చని ఎంతో సంతోషపడ్డ నిరుద్యోగ యువకులు ఒక్కసారిగా నిరాశ చెందారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద రుణాలు ఇవ్వాలని ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా ఎంపికైన లబ్ధిదారులు విన్నవిస్తున్నారు. కలెక్టర్లను కలిసి తమ సమస్యను వివరిస్తున్నారు. మూడు మాసాలు గడిచిన నేటికి ఈ పథకం విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అయినా రుణాలు అందజేస్తారని ఆశిస్తున్న వారికి నిరాశ ఎదురవుతుంది. సూర్యాపేట జిల్లాలో ఈ పథకానికి 60,304 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 16,738 యూనిట్లు మంజూరు చేశారు. ఈ యూనిట్ల విలువ 202.34 కోట్ల రూపాయలు. నల్లగొండ జిల్లాలో 79,493 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 24,609 యూనిట్లు మంజూరు చేశారు. ఈ యూనిట్ల విలువ 304.42 కోట్ల రూపాయలు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 38,900 మంది దరఖాస్తు చేసుకున్నారు. 10,582 యూనిట్లు మంజూరు చేశారు. ఈ యూనిట్ల విలువ 166.53 కోట్ల రూపాయలు. యూనిట్లు, నిధులు కేటాయించారు తప్ప అమలులో కార్యరూపం దాల్చకపోవడంతో మూడు మాసాలుగా దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. యూనిట్ల విలువ ఆధారంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఐదు విడతలుగా మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించింది. ఎంపికైన వారికి అక్టోబర్ లోపు మంజూరు చేయాలని ముందుగా భావించారు. కానీ ప్రక్రియ నిలిచిపోయింది. పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి మార్గదర్శకాలు రాలేదని అధికారులు అంటున్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి, యూనిట్లు కూడా కేటాయించి సిద్ధంగా ఉంచారు. కానీ ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూ స్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రుణాలు ఈ పథకం కింద నిరుద్యోగులకు అందజేస్తే బావుంటుందని పలువురు నిరుద్యోగులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ పథకం ద్వారా ఉపాధి పొందే యువకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. 50 వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉన్న నిరుద్యోగులకు పథక ప్రక్రియ అని నిలిపివేయడం మింగుడు పడటం లేదు. వెంటనే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించాలని పలువురు నిరుద్యోగులు కోరుతున్నారు.

# నూతన వరవడికకు శ్రీకారం చుట్టిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

**తొలిరోజు విశేషాలు..**

తొలి రోజే జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ఎదుట వివరించారు. భూ వివాదాలు, పెన్షన్ మంజూరులో జాప్యం, సామాజిక ఇబ్బందులు, ఇతర పరిపాలన సంబంధిత సమస్యలతో పాటు ప్రతి అంశాన్నీ కలెక్టర్ శ్రద్ధగా విని, ప్రజల ఎదుటే సంబంధిత అధికారులను సంప్రదించి తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఎవరి సమస్య ఎక్కడ పరిష్కారం అవుతుందో బాధితుల ఎదుటనే స్పష్టంగా తెలియజేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. గుండాల మండలం పరిధిలో భూ భారతి లో వచ్చిన దరఖాస్తులని వెంటనే పరిశీలించాలని తహసీల్దార్ కి ఫోన్ చేసి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు .రాజాపేట లో తాటి చెట్ల చుట్టూ శ్రీ గంధం చెట్లు పెట్టి గౌడ కులస్థులని తాటి చెట్టు ఎక్కనివట్లేదని దరఖాస్తు ఇవ్వడంతో సంబధిత ఎక్సైజ్ సూపరింటెండెంట్ కి అధికారికి ఫోన్ రేపటి లోగా సమస్య పరిశీలించాలని ఆదేశించారు. రాజాపేట, వలిగొండ కి సంబంధించిన గురుకుల పాఠశాలల్లో సీటు కావాలని విద్యారుల తల్లిదండ్రులు అడగగా వెంటనే స్పందించిన కలెక్టర్ సీటు ఇవ్వాలని సంబధిత స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టరు ఆదేశించారు.

**ప్రజల నుంచి స్పందన...**

ఈ కొత్త విధానం పట్ల ప్రజలలో విశేష సంతోషం వ్యక్తమైంది. మా సమస్యను నేరుగా కలెక్టర్ ఎదుట చెప్పుకునే అవకాశం లభించింది. తక్షణంగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని పలువురు అభిప్రాయపడ్డారు. సమస్యలు వెంటనే సంబంధిత శాఖలకు చేరడంతో ఆలస్యం తగ్గుతుంది. ప్రజల సమక్షంలోనే ఆదేశాలు జారీ కావడం వల్ల అధికారులు నిరక్ష్యం చూపే అవకాశాలు తగ్గుతాయి. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కలెక్టర్ హనుమంతరావు తీసుకున్న ఈ కొత్త పద్ధతి జిల్లాలో మంచి సానుకూల వాతావరణాన్ని ఏర్పడినట్లు అయింది .ఇది అధికారులు మరింత బాధ్యతతో పని చేయడానికి దోహదపడుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆవేదన !! కలెక్టర్ నేరుగా స్పందన....**

ప్రజావాణికార్యక్రమంసోమవారాలకే మాత్రమే పరిమితం కావడం, అదికూడా ఎక్కువగా మధ్యస్థాయి అధికారులు చూసుకోవడం వల్ల చాలామంది ప్రజల సమస్యలు కలెక్టర్ దృష్టికి వెళ్లకుండా మిగిలిపోతున్నాయని పలు వర్గాల విమర్శలు వచ్చాయి. ఈ లోటును పూడ్చుడానికి కలెక్టర్హనుమంతరావు తన ఛాంబర్లోనే ప్రజల సమస్యలు స్వీకరించే విధానాన్ని అమలులోకి తెచ్చారు.

**పాలనలో మరింత పారదర్శకత...**

ప్రజల సమక్షంలోనే ఆదేశాలు ఇవ్వడం వల్ల అధికారులు నిరక్ష్యం చూపే అవకాశాలు తగ్గుతాయి. ప్రతి వారం సమస్యల పరిష్కారం కోసం డైరెక్ట్ యాక్షన్ ప్లాన్ అమలు అవుతుంది. కలెక్టర్ ఎదుట ప్రజలు తమ సమస్యలు చెప్పినపుడు సంబంధిత అధికారులు వెంటనే స్పందించక తప్పదు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించిన ఈ వినూత్న పద్ధతి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించింది. ప్రజల ఎదుటే అధికారులను సంప్రదించి ఆదేశాలు ఇవ్వడం ద్వారా సమస్యలు తక్షణ పరిష్కారం దిశగా కదులుతున్నాయి. ప్రజల ఆవేదనకు ప్రత్యక్ష వేదిక కల్పించిన ఈ కార్యక్రమం, జిల్లాలో ప్రజా పరిపాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మలచనుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**సమస్యలను పరిష్కరించడమే ప్రత్యేక రోజు ప్రజాదర్బార్ : జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

ప్రజావాణిలో వచ్చిన సమస్యలతో పాటు వివిధ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వచ్చే బాధితుల సమస్యలను పరిష్కరించ్నే దుకే ప్రతి గురువారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపుతున్నారన్నారు. ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే బాధితుల సమస్యలను తీర్చే దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.

# పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను నివారించవచ్చు

పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో టైఫాయిడ్ జ్వరాలపై సమీక్ష నిర్వహించారు. తాగునీరు, మల బ్యాక్టీరియా ద్వారా టైఫాయిడ్ రావడానికి అవకాశం ఉందని, జిల్లాలో డెంగ్యూ జ్వరాలు తగ్గి టైఫాయిడ్ జ్వరాలు పెరుగుతున్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. పరిశుభ్రత లోపించడం కారణంగానే టైఫాయిడ్ వస్తున్న విషయాన్ని వైద్యాధికారులతో పాటు, సంబంధిత శాఖ అధికారులు గుర్తించాలన్నారు. ఇందుకుగాను పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా చూడాలని, ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగిన తర్వాతే వండడం, పూర్తిగా వండిన తర్వాత తినాలని, హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు భోజనానికి ముందు, తర్వాత ,టాయిలెట్ వెళ్లిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా గోర్లు తీసుకోనెలా అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో, అలాగే ప్రజలు సైతం కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, తాగునీటి వనరుల లో బ్లీచింగ్ పౌడర్ కలపడం వంటివి చేపట్టాలన్నారు. గ్రామాలలో ఎంపీఓలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులకు ఎంపీఓ నంబర్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. డాక్టర్లు వారి పరిధిలో టైఫాయిడ్ జ్వరాలు నమోదు కాకుండా ఒక్క టైఫాయిడ్ కేసు కూడా లేకుండా చూడాలని ఆదేశించారు. జ్వరాలు వచ్చినప్పుడే ముందే గుర్తించి పరీక్షలకు పంపించాలని, వైడల్ టెస్టులు తప్పనిసరిగా చేయాలని, మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టైఫాయిడ్ రాకుండా చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు.

జిల్లాలో టైఫాయిడ్ కేసులు నమోదుకు కాకుండా చూసే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిసిహెచ్ఎస్ మాతృనాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజకుమార్, సాంఘిక సంక్షేమ అధికారి శైలజ, డాక్టర్ వందన, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల పనులు మొదలు అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయని సంబంధిత అధికారులని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు వేగావంతం చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో మేస్త్రీలకు ఎక్కువ రేట్లు ఇవ్వకూడదని, ఇటుక రేటు కూడా జిల్లాస్థాయిలో నిర్ణయించామని అంతకంటే ఎక్కువ డబ్బులు ఇవ్వకూడదని ఇండ్లకు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఉన్నాయా లేవా అని పరిశీలించారు. పంచాయతీరాజ్ అధికారులు వెంటనే వచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేవో చూసి మోలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**చిట్యాల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం మండలంలోని కైలాపూర్ , ఏలేటి రామయ్య పల్లి గ్రామాలో గురువారం సందర్శించారు. పత్తి, వరి, మిర్చి పంటలను సందర్శించి, పరిశీలించారు .ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త , కోఆర్డినేటర్ డాక్టర్ ఏ విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు, తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటర్ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలనీ సూచించారు. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రా ములు 1 గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలనీ సూచించారు. పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి ఆరు నుండి ఎనిమిది లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రసం పీల్చే పురుగుల నివారణకై వేప నూనె (1500 పి పి ఎం) ఎకరాకు లీటర్ మందు చొప్పున , అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లునికామైడ్ 0.25 మీ. లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వరి పంటలో కాండం తొలచు పురుగు ఆశించడం జరుగుతుందని, కాండం తొలిచే పురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోలు 0.3 మి లీ చొప్పున లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలనీ, పొలాల్లో నాటుకున్న మిర్చి పంటలో వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కల మొదళ్ల లో 1 గ్రాము కార్బెండజిమ్ చొప్పున లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆయన వెం శాస్త్రవేత్తలు డా వెంకట రాజకుమార్, డాక్టర్ ఆర్. విశ్వతేజ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# గాయపడిన స్నేహితునికి ఆర్థిక సాయం

**రేగొండ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

టైర్ల కొట్టు షాపులో టైర్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశత్తు గాయపడిన వ్యక్తికి తన స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన క్యాతం విజేందర్ గత వారం రోజుల క్రితం ట్రాక్టర్ టైర్ రిపేర్ చేస్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తన కాలు, చేయి విరిగిపోగా తీవ్ర రక్తస్రావం అయింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విజేందర్ కు తన ఇంటర్మీడియట్ స్నేహితులు గురువారం నారాయణపురం లోని తన ఇంటికి చేరుకొని పరామర్శించారు. విజేందర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తనకు ధైర్యాన్ని నింపి మేమున్నామనే భరోసా కల్పించారు. 9 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేందర్ స్నేహితులు పెంబర్తి విజయ్, మద్దెల జీవన్, బర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రేప్, పోక్సో కేసులో నిందితునికి 21 ఏళ్ల జైలు శిక్ష, రూ. 30 వేల జరిమానా

*కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,*

రేప్ మరియు పోక్సో కేసులో కేసులో నిందితుడైన మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన జడిగల హరీష్ కు 21 సంవత్సరములు జైలు శిక్ష, రూ. 30 వేల రూపాయల జరిమాన విధిస్తూ పోక్సో చట్టం జడ్జి యన్. రోజారమణి తీర్పునిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పునకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తేదీ 23.07.2018 రోజు కట్టంగూర్ మండలము దుగునవెల్లి గూడెం గ్రామానికి చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలిక కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అదే గ్రామానికి నేరస్తుడు జడిగల హరీష్ తనను ప్రేమిస్తున్నానని మాయ మాటలు చెప్పి ఆమెను శారీరకముగా వాడుకుని, ఆమెను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించినాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై బి.రంజిత్ కేసు నమోదు చేయగా, శాలిగారం సిఐ క్యాస్ట్రో రెడ్డి, ఇట్టి కేసులో నేరస్థుడిని అరెస్టు చేసి పరిశోధన అనంతరము ఇట్టి కేసులో అంతిమ నివేదిక ను కోర్ట్ లో దాఖలు చేసినారు. కేసు విచారణ ఆనంతరము ఈ రోజు నేరస్థుడు అయిన జడిగల హరీష్ అను అతడికి 21 సంవత్సరములు జైలు శిక్ష మరియు 30 వేల రూపాయల జరిమాన విధించినారు . కేసు విచారణకు ప్రస్తుత శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కొండల్ రెడ్డి, ఎస్ఐ, కట్టంగూర్ మునుగోటి రవీందర్, కోర్టు పిసి, రువ్వ నాగరాజు సహకరించించగా ప్రాసిక్యూ షన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూ టర్ వేముల రంజిత్ కుమార్ వాదించినారు.

# చోరీ కేసులో ఇరువురికి జైలు శిక్ష, జరిమానా

*కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,*

దొంగతనము కేసులో పార్థి గ్యాంగ్ కి చెందిన ఇద్దరు నేరస్థులకి 18 నెలలు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ నకిరేకల్ కోర్టు జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ ఆరిఫ్ తీర్పు నిచ్చినట్టు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించి ఎస్సై అందించిన వివరాల ప్రకారం

దొంగతనము కేసులో మహారాష్ట్ర పార్థి గ్యాంగ్ కి చెందిన ఇద్దరు అప్పా పాండు రంగపవార్, శుభం అశోక్ పవార్ అను పార్థి గాంగ్ కి చెందిన ఇద్దరు నేరస్థులకి 18 నెలలు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ నకిరేకల్ కోర్టు జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ ఆరిఫ్ తీర్పునిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తేదీ 16.06.2024 రోజు సాయంత్రము 6 గంటల సమయమున కట్టంగూర్ మండలము ఐటిపాముల గ్రామానికి చెందిన బెల్లి నర్సింహా, అను అతడు కట్టంగూర్ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 15.06.2024 రోజు రాత్రి, ఇంటికి తాళం వేసి తన ఇంటి పైన పడుకోగా గుర్తు తెలియని దొంగలు తన ఇంటి తాళము పగల కొట్టి, బీరువాలో గల బంగారు వెండి వస్తువులు దొంగిలించుకొని పోయినారని, ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి ఎస్.ఐ నన్నెపంగ శ్రీను కేసు నమోదు చేయగా, ఇట్టి కేసులోని నేరస్తులని చిట్యాల సిఐ నాగరాజు పట్టుబడిచేసి రిమాండ్ కు పంపించి నారు. పరిశోదన అనంతరము ఇట్టి కేసులో అంతిమ నివేదిక ను కోర్ట్ లో దాఖలు చేసినారు. కేసు విచారణ ఆనంతరము ఈ రోజు నేరస్థులు పార్థి గ్యాంగ్ కి చెందిన, అప్ప పాండు రంగా పవార్, శుభమన్ అశోక్ పవార్, అను వారికి 18 నెలలు కఠిన కారాగార శిక్ష మరియు 2 వేల రూపాయల జరిమాన విదించినారు . కేసు విచారణ కు ప్రస్తుత ఎస్ఐ, కట్టంగూర్ మునుగోటి రవీందర్, కోర్టు పిసి, కె. వెంకన్న సహకరించించగా ప్రాసిక్యూషన్ తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె, విజయ వాదించినారు.

## అక్రంగా నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్ల పట్టివేత

*చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

నిబంధనలకు విరుద్దంగా గృహ అవసరాలకు వాడే గ్యాస్‌ను చిన్న సిలిండర్లకు ఎక్కించి విక్రయాలు చేపడిన కఠిన చర్యలు తప్పవని సిఐ మన్మదకుమార్ హెచ్చరించారు. పెద్ద సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లకు గ్యాస్ ఎక్కిస్తున్నారన్న నమ్మదిన సమాచారం మేరకు రత్నానగర్‌లో తడకమల్ల రామలింగస్వామి ఇంటిని సోదా చేయగా అందులో ఇండిజన్ సిలిండర్ పెద్దది-1, ఖాళీ సిలిండర్లు -3, ఇండియన్ సిలిడర్లు చిన్నవి-9, వెయింగ్ మిషన్‌లు లభించాయని, వాటిని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని ఇన్స్‌పెక్టర్ ఆదేశాల మేరకు ధర్యాప్తు జరుపుతున్నామని ఎఎస్ఐ కరుణాకర్ తెలిపారు.

## నల్లగొండను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తాం - యస్.పి శరత్ చంద్ర పవార్
## 207 కిలోల గంజాయి దహనం



*నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 11*

నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి పూర్తి కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రగ్స్ వాడుక పై ఉక్కు పాదం మోపుతున్నామని మోపుతున్నారు జిల్లా పోలీసులు ఈ క్రమంలో భాగంగా ఇటీవలి జిల్లాలో 18 కేసుల్లో గంజాయి, మత్తు పదార్థాలు సీజ్ చేశారు. సీజ్ చేసిన 52 లక్షల విలువైన 207.056 కేజీల గంజాయినికోర్టు ఉత్తర్వుల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోనిగుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్‌లో గంజాయి, టాబ్లెట్స్, చెట్లు దగ్దం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో కూడా పాల్గొనకూడదని అన్నారు.అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డ్రగ్స్ గంజాయి గురించి ఎటువంటి సమాచారం తెలిసినా టోల్‌ఫ్రీ నంబర్ 8712670266 కు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పి శివరామిరెడ్డి. సీఐ నాగరాజు. ఎస్సై క్రాంతి కుమార్. మరియు ఉన్నతాధికారులు.సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతారం గ్రామంలో పిడుగు పడి పాడి గేదె మృతి

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :*

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో పిడుగు పడి రైతు బిట్ల సంజీవ యొక్క పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వాడు వీడు విలువ సుమారు 90 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు

## అత్యాచారం చేసిన నిందితుని 21 ఏళ్ల జైలు, జరిమానా

### ఏడాదిలో పోక్సో యాక్ట్ క్రింద 17 కేసులలో 18 మంది

### నిందితులకు జైలు, జరిమా.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 11 :*

పెళ్లి చేసుకుంటానని ఆయన మాటలు చెప్పి మేనేజర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తూ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వివరాల ప్రకారం.. కట్టంగూర్ మండలం దుగినెల్లి గ్రామానికి చెందిన జడిగిల హరీష్ ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా అనుభవించించి మోసం చేసిన ఘటనలో బాధితురాలు తేది 23 జూలై 2018 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడి పై కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేసారు. గురువారం సెకండ్ క్లాస్ అడిషనల్ జడ్జి, ఎస్సీ ఎస్టీ అత్యాచారం, పోక్సో కేసుల కోర్టు నిందితునికి దోషిగా నిర్ధారించి, 21 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.35,000 జరిమానా, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా పోక్సో యాక్ట్ ప్రకారం 17 కేసులలో 18 మంది నిందితులకు గౌరవ న్యాయస్థానం జైలు శిక్ష, జరిమాన విధించడం జరిగిందని ఎవరైనా మైనర్ బాలికలపై ఆత్యాచారాలకు పాల్పడితే ఎప్పటికైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో సరైన సాక్ష్యాధారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి, ఎస్ఐ రంజిత్ కుమార్, ప్రాసెక్యూషన్ కు సహకరించిన డీఎస్పీ కె.శివరాం రెడ్డి, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి, కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సీడీఓ రువ్వా నాగరాజు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.




## హత్యాయత్నం కేసులో నలుగురికి 5 ఏళ్ల జైలు

*గరిడేపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో 2018లో జరిగిన దాడి కేసులో నలుగురు నిందితులకు గురువారం హుజూర్నగర్ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టు శిక్ష విధించింది. గరిడేపల్లి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బాపూజీ తండాకు చెందిన కాంతమ్మ, గూగులోతు బాబుపై వ్యక్తిగత విభేదాల కారణంగా బాణోతు శివ, గూగులోతు శంకర్, బాలు, చెన్నా కలిసి సీత్లా తండా బ్రిడ్జ్ వద్ద రోకలి బండలు, క్రికెట్ స్టిక్స్‌తో దాడి చేశారు. ఈ ఘటనలో బాబు తప్పించుకోగా, కాంతమ్మ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందింది. గరిడేపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన అనంతరం, సాక్ష్యాధారాలు పరిశీలించి అసిస్టెంట్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డా.ఎం. రాధాకృష్ణ నలుగురికీ ఒక్కొక్కరికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో నెలరోజుల సాధారణ శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలువేరు వెంకటేశ్వర్లు, కోర్టు కానిస్టేబుల్ల్ లు బొడ్డుపల్లి సైదులు, రాము సహకారం ఉందని గరిడేపల్లి ఎస్ఐ నరేశ్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*



వ్యాయామ విద్య, క్రీడల అభివృద్ధి క్ కోసం నిరంతరం కృషి చేస్తన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్న త పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యా యులు క్షీ రాభిషేకం నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యా యులు మాట్లాడుతూ విద్యాభి వృద్ధి కోసం వెనువెంటనే నిర్ణయా లు తీసుకుంటూ పదోన్నతి బది లీలతో పాటు స్పోర్ట్స్ బడ్జెట్ కేటాయించడం అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ కాంప్లెక్స్ మీటింగ్స్ నిర్వహించ టం ఎంతో అభినంద నీయమని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపా ధ్యాయులు డి.రవి కే.సుధీర్ రెడ్డి వల్లపు దాసు.మైసయ్య గౌడ్, జనార్దన్ రెడ్డి బి.రంగ, ఉస్మాన్ షేక్, ఉపేంద్ర, రవీందర్ రెడ్డి, హుస్సేన్ గౌడ్ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు ఏసు పాదం, అంబేడ్కర్, ప్రదీప్, నరేష్ సుభాషిణి, రాజ్యలక్ష్మి మ్మ, లలిత ధనమ్మ ,ప్రమీల, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి మ్మ చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార*

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, నజీమా, శ్రీవాణి విద్యాలయం ఉపాధ్యాయులు లక్ష్మి మ్మ, సబిహా, అంజలి స్కూల్ ఉపాధ్యాయులు ఎస్.కె. యాకూబ్, రజిత, పినాకిల్ స్కూల్ ఉపాధ్యాయులు కవిరాజ్, ఎస్.కె. అజీమ్, అభ్యాస స్కూల్ ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్ రెడ్డి జ్యోతిలను పూలమాలతో శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్చల్లా ప్రభాకర్ రెడ్డి జిల్లా వై. సత్యనారాయణ రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు కీత కనకారావు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు, గ్యాట్ సర్వీస్ చైర్ పర్సన్ చింతకుంట్లపూర్ణచంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాం రెడ్డి, రామస్వామి, శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు కొప్పుల రంగారెడ్డి, చిత్రం విశ్వనాథం మూలగండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాలు, బాల వెంకటేశ్వర్లు, సావయ్య, ప్రగతివిద్యాలయంప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రెడ్డి పినాకిల్ ప్రధానోపాధ్యాయులు షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ముందు రైతు సంఘం ధర్నా

**నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



రైతులకు సరిపడా యూరియా ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారకేంద్రం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడారు. రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయక లేక పోవడం తో పొలాల్లో ఉండాల్సిన రైతులు రైతు సహకార కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఒక్క బస్తా యూరియా దొరకక పోవడం తో రైతులు కడుపు మంటతో రగిలి పోతున్నారని అన్నారు. ఈ పాపానికి కారకులు ఎవరని రైతులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం కూడా ముందుకు సాగదని అన్నారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం ముందుచూపు లేక పోవడం తో ప్రయివేట్ నానో కంపెనీలకు లొంగిపోవడం తో డిమాండ్ ఆధారంగా 72 లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల యూరియా ను 62 లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల యూరియా వరకే ఇండెంట్ పెట్టడం ,10 లక్షలకోట్ల ఇండెంట్ తగ్గించటం రైతుల పట్ల చూపిస్తున్న సవతితల్లి ప్రేమే మాత్రమేనని, రైతులను వ్యవసాయానికి దూరం చేయడమేనని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ రంగాలకు అప్పజెప్పడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియాను తెప్పించడం లో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. చిన్న సన్న కారు దళిత, గిరిజన రైతులు బయట కొనలేక ఇప్పటికే ఎకరానికి ముప్పైవేల రూపాయలు ఖర్చుచేసి వరిసాగు చేస్తే ఒక్క యూరియా బస్తా కోసం పొద్దస్తమానం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రైవేట్ డీలర్లకి యూరియా ఇవ్వగా అధిక ధరలకు అమ్ముతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల వద్ద కూడా రెండు వందల రూపాయలకు అమ్మేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకపోయినా ప్రైవేటు డీలర్ల వద్ద 200 రూపాయలకి అమ్మకపోయినా రైతుల తరుపున ప్రత్యక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈధర్నాలో మల్లెల వెంకన్న, రైతు సంఘం నాయకులు రేఖ తిరపయ్య, సంపత్ పిచ్చయ్య, కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, వెలుగోరి పాందు, వెంకన్న, వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు .

## అనురాగ్ లో
## వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు

**అనంతగిరి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజినీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం పై ఎంబీఏ విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించిం చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ మోటివేటర్ డా. సంద్ర సుధీర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత యువతరం తీవ్ర ఒత్తిడి, ఒంటరితనంతో పాటు మానసిక అలసటకు లోనవుతుండడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. స్థిరమైన ఉద్యోగ అవకాశాల లేకపోవడం, సామాజిక భద్రతా వలయాల తక్కువ వేతనంతో యువత ఒంటరిగా పోరాడే పరిస్థితిలో ఉన్నారని అభిప్రాయపడ్డారు. ప్రేమ సంబంధాల విషయంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, భావోద్వేగ నిర్ణయాలు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. లక్ష్యంపై దృష్టి పెట్టడం, జీవితాన్ని సమర్థవంతంగా నడిపించేందుకు సానుకూల దృక్పథం కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు. మన మనుగడకు, ఉన్నత స్థితికి కృషి చేస్తున్న మన తల్లిదండ్రులకు, గురువులకు ఎప్పుడు రుణపడి ఉండాలని, వాళ్ల సలహాలు సూచనలతో జాగ్రత్తగా చూసుకుంటూ, వాళ్లతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆవిడ చెప్పారు. ముఖ్యంగా సోషల్ మీడియా, మొబైల్‌ఫోన్లు వాడకంతో వచ్చే ఆరోగ్య సమస్యలపై స్పష్టంగా హెచ్చరించారు. నిరాశ, నిస్పృహ నుండి బయటపడేందుకు మానసికంగా ఆరోగ్యంగా



ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. సమాజంలో కలిసికట్టుగా ఎదగాలంటే సహాయ వలయాలు, నైపుణ్యాలు, ఉమ్మడి సంక్షేమం కీలకమని అన్నారు. సుమారు రెండు గంటల పాటు కొనసాగిన ఈ సదస్సులో, విద్యా ర్థులతో ఎన్నో అంశాలపై ప్రత్యక్ష పరస్పర చర్చ జరగడం విశేషం. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా మన కళాశాలలోకి డా. సంద్ర సుధీర్ రావడం గొప్ప గౌరవం అన్నారు. విద్యార్థుల ఆశయ సాధనకు ఇలాంటి కార్యక్రమాలు తమ కళాశాల ఎప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమర్ పాషా, హెచ్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కె. రమేష్ వివిధ విభాగాల ఆధ్యాపకులు, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

## తీరని యూరియా కొరత

**నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



యూరియా కొరత రైతులను వెంటాడుతూనే ఉంది. గురువారం నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకారసంఘం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. తెల్లవారుజామున 5 గంటలకే సహకార సంఘం వద్దకు చేరుకొని క్యూ కట్టారు. సాయంత్రం వరకు వచ్చిన లోడ్ యూరియా రైతులకు అందజేశారు. పోలీసు బందోబస్తు నడుమ ఒక్కొక్క రైతుకు ఒకబస్తా యూరియా అందించారు. మండలంలో కొద్ది రోజులుగా యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలో మూడు వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల పరిధిలోని రైతులు యూరియాలోడు రాగానే అక్కడికి చేరుకుంటున్నారు. సరిపడా ఇవ్వడం లేదని ఆందోళన చేపట్టారు. మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, సహకార సంఘ సిబ్బంది దగ్గరుండి వచ్చిన లోడ్ యూరియాకు అనుగుణంగా రైతులకు యూరియా బస్తాలను అందించారు.

## జిపిఓల నియామకం

**నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాలకు జిపిఓ లను నియమించారు. ఈ మేరకు వారు విధుల్లో చేరారు. వల్లపురం గ్రామానికి జి. శోభన్ బాబు, రామాపురం గ్రామానికి అమరారపు నాగేశ్వరరావు, రత్నవరం గ్రామానికి నూక పొంగు వీరస్వామి, నడిగూడెంకు చింతమళ్ళ కోటయ్య, బృందావనపురం కు కస్తాల నాగరాజు, సిరిపురంకు ఇమామ్ అలీ, కరివిరాల, కాగిత రామచంద్రపురం గ్రామాలకు నరసింహారావు లను జిపివోలుగా నియమించినట్లు తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. జిపివులతో సమావేశం నిర్వహించి తాసిల్దార్ పలు సూచనలు ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాల తో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ లో ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






## పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**కోదాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం మండలపరిధిలోని నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి లో జరుగుతున్న మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్ లను పరిశీలించారు. పదవతరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. భవిష్యత్ లో విద్యార్థులు ఏమి అవ్వాలని ఉందని అడిగి తెలుసుకొని చదువు కుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు. ఆయన వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయురాలు శైలజ, ఆర్ ఐ జగదీష్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**మునగాల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 20 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడిటోరియం నందు నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యా శాఖ తరఫున స్థానిక ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు పూలమాల శాలువాల తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో ఉత్తమఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు భరత్ బాబు, సైదయ్య గౌడ్, మండల ఉత్తమఉపాధ్యాయులుగా ఎంపికైన గెజిటెడ్ హెడ్మాస్టర్ దీపాదేవి, వినోద, అన్నపూర్ణ, జ్యోతి, శ్రీలత, లక్ష్మి, మహేశ్వరి, నాగలక్ష్మి, వీరస్వామి, మధుబాబు, ఉపేందర్, సైదులు, హరికృష్ణ, విద్యా భవాని, వాణి, గాయత్రి, స్వాతి, తదితరుల్ని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించినట్లు ఎంఈఓ తెలిపారు.

## స్నేహితుల ఆర్థిక సహాయం

**నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య ఇటీవల కరెంటు షాక్ కు గురై మృతి చెందారు. 2003లో పదవ తరగతి పూర్తి చేసిన స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఇద్దరు పిల్లలు ఉండగా ఒక్కొక్కరి పేరుపై 50 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలను పోస్టల్ డిపాజిట్ ద్వారా జమచేసి ఆర్థిక భరోసా కల్పించారు. తన స్నేహితుని కుటుంబసభ్యులకు తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆర్థిక సహకారం అందించి స్నేహితులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు అభినందించారు.

# హాస్టల్ వార్డెన్ లు స్థానికంగా ఉండాలి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11:* హాస్టల్ వార్డెన్ లు స్థానికంగా ఉంటూ హాస్టల్ లో ఉండే పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి, అనుమల మండల స్పెషల్ ఆఫీసర్ బొల్లారం భిక్షపతి వార్డెన్ లకు సూచించారు. గురువారం హాలియాలోని ఎస్సీ బాయ్స్, గర్ల్స్ హాస్టలు, కేజీబీవీ, కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉపకేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్స్ లలో వారు గమనించిన విషయాలను వార్డెన్ లకు సూచిస్తూ హాస్టల్స్ లోని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని కూరగాయలు, ఆకుకూర మొక్కలు నాటాలని వాటి ద్వారా వచ్చిన ఆకుకూరలు, కాయగూరలను వంటకు ఉపయోగించాలని తెలిపారు.



అదేవిధంగా ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి లో విద్యార్థులను చదవించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి కేంద్రాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు నడిపించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో ఏడవ తరగతి విద్యార్థులను ఆంగ్లం సబ్జెక్ట్ చదవించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లు ఉన్నప్పుడు మిగతా ఉపాధ్యాయులు సెలవులు పెట్టకుండా పాఠశాల సాఫీగా నడిచే విధంగా ప్రధానోపాధ్యాయులకు సహకరించాలని ఉపాధ్యాయులకు తెలియ చేశారు. అదేవిధంగా కొత్తపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కాబట్టి జ్వరాలు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా సబ్ సెంటర్లో ఉన్న మందులు మొత్తాన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి, హాస్టల్ వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీకి సన్నద్ధం

*నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*
ఈనెల 21 నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానుంది. ఈ మేరకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు సన్నద్ధమవుతుంది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అక్కా చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరల పంపిణీ చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించే విధంగా చీరల పంపిణీకి సన్నద్ధమైంది. గత ప్రభుత్వం ఒక చీర మాత్రమే పంపిణీ చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక్కొక్క మహిళలకు రెండు చీరలను పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 17,976 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. 2.20 లక్షల చీరలు పంపిణీ చేసే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించారు. ఈనెల 13న కలెక్టరేట్ కార్యాలయానికి చీరలు చేరుకోనున్నట్లు సమాచారం. ఆ తర్వాత చీరలను మండలాలకు, గ్రామాలకు చేర్చి పంపిణీ చేస్తారు. జిల్లా వ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు డి ఆర్ డి ఓ శాఖ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేస్తారు. జిల్లా కేంద్రానికి చేరుకోగానే వెంటనే మండలాలు, గ్రామాలకు పంపనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



*నడిగూడెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*
స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు సాధించిన హిందీ ఉపాధ్యాయులు పీర్ సాహెబ్, కృష్ణవేణి లను ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు సన్మానించి మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం వారిలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. విధులను చిత్తశుద్ధితో అంకుటిత దీక్షతో నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ఈ క్రమంలోనే ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోలానా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని జ్యోతి

*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవా*
మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరాల జ్యోతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకున్నారు.తన అద్భుతమైన బోధన పద్ధతులు, విద్యార్థుల పై చూపిన అంకితభావం, చిత్తశుద్ధి కారణంగా ఈ సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ చేతుల మీదుగా గురుపూజోత్సవ కార్యక్రమంలో అందుకున్నారు.ఈ సందర్భంగా ఇందిరాల జ్యోతి మాట్లాడుతూ ఈ అవార్డు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ,తల్లిదండ్రుల సహకారానికి ప్రతిఫలంగా లభించిందన్నారు.అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని,వృత్తి పట్ల అంకితభావంతో పని చేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు.ఉపాధ్యాయురాలు జ్యోతి అవార్డు అందుకోవడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్, లింగగిరి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పెనుగొండ శ్రీనివాస్ , హెచ్ఎం గాయం ధనలక్ష్మి , ఉపాధ్యాయులు నజీమా, అంజుమ్, చందులు హర్షం వ్యక్తం చేశారు.

## పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ



*అనంతగిరి సెప్టెంబర్ 11 ప్రభాత వార్త:*
పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది.ఈ సంఘటన ప్రజల్లో భయాందోళన రేకెత్తించింది.ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి రాదకృష్ణ ఇంట్లో బుదవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం తెరిచి సుమారు 2తులాల బంగారం అపహరించుకపోయినట్లు బాధితుడు రాదకృష్ణ కూతురు ఇదిరాల సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.ఉదయం ఇంట్లో నివసించే వారు తమ వ్యక్తి గత పనులు,వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చి గదిలోకి వెళ్లి చూడగా బీరువా నుండి ఓ కవర్ కింద పడి ఉండడం గమనించి బీరువా తెరిచి చూడగా లాకర్లో ఉన్న బంగారం లేకపోవడంతో కోదాడలో ఉన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ఎస్సై నవీన్ కుమార్ క్లూస్‌టీం బృందానికి సమాచారం ఇవ్వడంతో చోరీ జరిగిన ఇంట్లో చోరీ చేసేందుకు ఉపయోగించిన వస్తువుల ఆనవాళ్లను సేకరించారు.ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయి విచారణ చేపట్టి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఇప్పటికే పోలీసులు చోరీ పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారని వారు అన్నారు

## పెద్ది వెంకటయ్య గౌడ్ మృతికి డాక్టర్ ప్రసన్నరాజ్ ఘన నివాళులు



*కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,*
కట్టంగూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ తండ్రి పెద్ది వెంకటయ్య దశదినకర్మలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, చెరుకు వెంకటాద్రి, చింత నాగార్జున, ఊట్కూరి నాగయ్య, తండు సోమయ్య. నిమ్మనగోడి శివ, బాణాల ఎలమంద, సిగ శ్రీనివాస్, ఎరుకల మల్లేష్ గౌడ్, అంతటి నగేష్, చీరబోయిన నాగరాజు. ఊట్కూరి కళ్యాణ్, ఊట్కూరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## కుక్క కాటుకు వెంటనే టీకాలు వేయించుకోవాలి

*తిపురారం. ప్రభాతవార్త:*



ప్రస్తుతం గ్రామాల్లో వీధి కుక్కలు అధికంగా ఉన్నాయని, వాటి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆ సందర్భంగా కుక్క కాటుకు గురైతే వెంటనే టీకాలు వేయించుకోవాలని అంజన పల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రె బీస్ వ్యాధి నియంత్రణపై జరుగుతున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్, అప్పలమ్మ గూడెం,లోక్య తండా గ్రామాలలోని పాఠశాలలో విద్యార్థులకు వీధి కుక్కల తో జాగ్రత్తగా ఉండాలంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వీధి కుక్కల బాధపడకుండా జాగ్రత్తగా వెళ్లాలని, కుక్క కాటుకు గురి అయితే వెంటనే గాయాన్ని సబ్బుతో కడిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యున్ని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. వీధి, పెంపుడు కుక్కలకు రేబిస్ నియంత్రణకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గజ్జె ల అనిత, ఎండి అజ్మత్, గండె అశోక్, ఎన్. నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:



*తిపురారం. ప్రభాతవార్త:*
ప్రభుత్వ ప్రాధాన్యాలను గుర్తించి ప్రభుత్వ చౌక ధరల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందిస్తున్న రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘం నూతన మండల అధ్యక్షులు నేనావత్ ధర్మానాయక్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా నేనా వ త్ ధర్మానాయక్, ప్రధాన కార్యదర్శిగా రేపాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చామల అమిత్ రెడ్డి,పనస దుర్గమ్మ, కోశాధికారిగా కొనకంచి రాంబాబు లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం తహశీ ల్దార్ గాజుల ప్రమీలను మర్యాదపూర్వక కలుసుకున్నారు. ఆమె శాలువాలు కప్పి నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు మెరుగైన సేవలందించి పారదర్శకంగా సరుకులను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు యూసుఫ్ బాబా, షే క్ హుస్సేన్, రాములు నాయక్, దశరథ, బిచ్చు నాయక్, నగిరి శ్రీనివాస్, పూల సుధాకర్ తదితరులున్నారు.




# ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయాలి

## మండలంలోని రాజీవ్ గాంధీ, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఇరిగేషన్ పనుల పరిశీలన

## రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాం. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 11:*

మండలంలో నిర్మాణం చేపట్టిన ఎత్తిపోతల పథకాల పనులు ముమ్మరం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మండలంలోని దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్, వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెల్లటూరు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం హైదరాబాద్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబందించిన ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారని తెలిపారు. అంతే కాకుండా వెల్లటూరు గ్రామంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి అక్కడక్కడ భూసేకరణకు సంబంధించి టైటిల్, సరిహద్దులు, ఆటవి శాఖ వివాదాలు ఉన్నాయని వాటిని క్షేత్ర స్థాయి లో పరిశీలించటం జరిగిందన్నారు. సమస్యలు ఉన్న రైతులతో విడివిడిగా మాట్లాడి, ఆ భూములకి సంబందించిన ఆధారాలు జతపర్చి ఆర్డీఓ కి



దరఖాస్తు సమర్పించాలని, ఆ దరఖాస్తులను 15 రోజులలో పరిశీలించి చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఇప్పటికే ముత్యాల బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ పూర్తయిందని గ్రామాల వారీగా అవార్డులు జారీ చేసి ఎలాంటి వివాదం లేని రైతులకు 30 కోట్ల రూపాయలు నష్టపరిహారం కింద రైతులకు చెల్లించడం జరిగిందని అన్నారు. వర్షాలు తగ్గినందున ఎక్కువ మిషనరీని ఏర్పాటు చేసుకొని, కావాల్సినన్ని పైపులు సమకుర్చుకొని, ఎక్కువ సిబ్బందిని నియమించి , పైప్ లైన్లు త్వరగా వేయాలని అదేవిధంగా పంప్ హౌస్ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు.

**జిల్లాలో యూరియా సరిపోను ఉంది :**



జిల్లాలో యూరియా సరిపోను ఉందని, రైతులకు ఎంత అవసరం ఉంటే అంతే తీసుకోవాలని, ముందస్తుగా తీసుకొని నిల్వ చేసుకోవద్దని బుధవారం ఒక వ్యాగన్, గురువారం ఒక వ్యాగన్ యూరియా వచ్చిందని, వాటిని వ్యవసాయ అధికారుల ద్వారా అన్ని పి ఏ సి ఎస్, ఆగ్రో సెంటర్ లకు సరఫరా చేసి రైతులకు పంపిణి చేసేలా చర్యలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరు కూడా యూరియా విషయంలో ఇబ్బందులకు గురి కావద్దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు అశోక్, సత్యనారాయణ, డి ఈ స్వామి, ఏ ఈ శ్రీనివాస్, ఎఫ్ ఆర్ ఓ ఆదిత్య,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక చికిత్సలు చేసే అర్హత లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు

**అనుమతి లేని క్లినిక్ పై అధికారుల కొరడా**

**అన్ని క్లినిక్ లకు, అల్లోపతి కేంద్రాలకు**

**అనుమతులు తప్పని సరి**

**డిఎంహెచ్ వో చంద్రశేఖర్**

*హుజూర్ నగర్ రూరల్ , సెప్టెంబర్ 11, ప్రభాత వార్త :*

ప్రాథమిక చికిత్సలు చేసే అర్హత లేకుండా ఎవరైనా క్లినిక్ లను నిర్వహించి వైద్యం చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆరోగ్య , వైద్య శాఖ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ, లింగగిరి గ్రామాలలో ప్రైవేటు క్లినిక్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూరుగడ్డ గ్రామంలో ఎలాంటి విద్య, వైద్య అర్హత లేకుండా ప్రవేట్ క్లినిక్ నిర్వహిస్తున్న వట్టికూటి రాంబాబు క్లినిక్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ చంద్రశేఖర్



మాట్లాడుతూ కనీసం ప్రాథమిక వైద్యులు చికిత్సలు చేసే అర్హత లేని వారు ఆర్ఎంపి వైద్యులుగా చలామని అవుతున్నారని అన్నారు. అర్హత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వైద్యం చేస్తే తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రథమ చికిత్స కేంద్రాలలో మెడికల్ షాపులు నిర్వహించడం, అలోపతి సేవలను అందించడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు . క్లినిక్ లు, ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ కేంద్రాలకు అలోపతి వైద్య, విద్యా అర్హతలు కలిగి ఉండి రిజిస్ట్రేషన్ చేయించుకున్న



తరువాతనే ప్రాక్టీస్ కు అర్హత ఉంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తప్పనిసరి అన్ని క్లినిక్ లను, అల్లోపతి కేంద్రాలను, స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో డాక్టర్ జయ మనోరి, డిప్యూటీ డిఎంహెచ్ఓ జి. చంద్ర శేఖర్, పిఓడిఆర్ఎ, డిప్యూటీ డిఎంహెచ్ఓ సూర్యాపేట నాజియా తబస్సుమ్ ,వైద్యాధికారి వేణుగోపాల్ , సంజీవ్ రెడ్డి, వైద్య బృందం పాల్గొన్నారు.

# అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం అమిత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన అంతటి నాగరాజు, అంతటి నరేష్, వెలిమినేటి లింగారెడ్డి, మర్రి రాములు, మర్రి శంకరయ్య, జనపాల స్వామి, కురుపటి ఊషయ్య, వడ్డేపల్లి నర్సింహా, బొడ్డు యాదయ్య, బొడ్డు రాముతో పాటు పలువురికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకుడు పల్లపు



బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, బోయ స్వామి, రూపని చంద్రయ్య, బోయ రాములు, బోయ లక్ష్మయ్య, మర్రి సత్తయ్య, జనపాల రాము, వసుకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ రైతులకు ధరల నిరాశ....!!

*ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 11*

నకిరేకల్ లోని నిమ్మ మార్కెట్ కు భారీగా దిగుమతి అవుతున్న నిమ్మకాయలకు తగిన ధర లభించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు. ప్రస్తుతం ఒక బస్తా కేవలం 300 రూపాయలు నుంచి 350 రూపాయలు మధ్య మాత్రమే కనుగొను చేస్తున్నడంతో పెట్టుబడి కూడా రావడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సెప్టెంబర్ నెలలో ఇదే బస్తాకు వెయ్యి రూపాయల నుంచి 1200 వరకు ధర పలికిందని ప్రస్తుత పరిస్థితి తమకు నిమ్మ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా సైన్స్ సెమినార్‌లో బోడంగిపర్తి విద్యార్థుల ప్రతిభ



*చండూరు రూరల్,11సెప్టెంబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లాలో సైన్స్ సెమినార్‌లో క్వాంటమ్‌ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ ఛాలెంజెస్‌అనే అంశంపై జెడ్పీహెచ్ఎస్ ఎంజిఎం బోడంగిపర్తి 9వ తరగతి విద్యార్థిని ఏ.అక్షర జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు.

# పెద్ది వెంకటయ్య గౌడ్ మృతికి డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఘన నివాళులు



*కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,*

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దోనిబావికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్, పెద్ది రవిల తండ్రి పెద్ది వెంకటయ్య గౌడ్ దశదినకర్మలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి, పవన్ సాయి ఆసుపత్రుల వ్యవస్థాపకులు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ది బాల నరసింహగౌడ్, పెద్ది రవి, నకిరెకంటి నరసింహగౌడ్, బింగి నరసింహ గౌడ్, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ పట్టణ మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పిల్లలమర్రి వెంకట నరసమ్మ, ఎన్



శేఖర్ రెడ్డి, ఇందిరాల సీతారాములకు గురువారం పట్టణంలోని టౌన్ హాల్లో మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీ య సన్మానం నిర్వహించి పదవీ విరమణ వీడ్కోలు పలికారు. అలాగే పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేసి గ్రామ పాలన అధికారులు గా బదిలీపై వెళ్తున్న 19 మంది వార్డు ఆఫీ సర్లకు వీడ్కోలు సన్మానం ను మున్సిపల్ కమిషనర్, సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పె క్టర్ మెరిగ అశోక్, మున్సిపల్ ఏఈ వినోద్ కుమార్, జే ఏ ఓ శ్రీధర్, రంగారా వు, రామారావు, నాగిరెడ్డి కార్యా లయ వివిధ విభాగాధిపతులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది మెప్మా ఆర్పీ లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను మాయం చేసిన అవినీతి దేగలను సస్పెండ్ చేయాలి



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 11

నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డి గ్రామంలో ఇటీవల కారోబార్ను సస్పెండ్ చేయడం చాలా హీనమైన చర్య అని ఎల్లారెడ్డిగూడెం బీఎస్పీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కొంతమంది అవినీతిపరులు గ్రామంలో గత మూడు నాలుగు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ నిధులకు సంబంధించిన రికార్డులను మాయం చేశారని, నిజంగా డిపిఓ చిత్తశుద్ధి ఉంటే , అవినీతికి పాల్పడిన అధికారులను, దానికి సహకరించిన వ్యక్తులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన , క్రింది స్థాయి ఉద్యోగుల మీద, ఉన్నత స్థాయి ఉద్యోగుల దౌర్జన్యాన్ని బీఎస్పీ నాయకులు ఎండగట్టారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి కారోబార్ని విధుల్లోకి తీసుకోకపోతే, క్రింది స్థాయి ఉద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్, మండల కోశాధికారి పాల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, సీనియర్ నాయకులు, మేడి అశోక్ , సోషల్ మీడియా ఇన్చార్జి సిరిపంగి భూపాల్, నారపాక రాజు, ఇంద్రకంటి లింగస్వామి, దండు ప్రశాంత్, మేడి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు నిరాశ్రాయురాలైన కుటుంబం




డిండి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,

మండలపరిధిలోని నగర దుబ్బతండా కి చెందిన కరంటోతు అచ్చి భర్త గేమ్యా కి చెందిన నివాస గృహం గురువారం కురిసిన వర్షానికి ఇల్లు కూలి పోయింది. దీంతో ఆమె కుటుంబం నిరాశ్రయిరాయలైంది. ఇంట్లో బాధి తు రాలితో సహ ఆమె కుమారుడు కోడలు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచా రం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న మండల తహశీల్దార్ హను మంతు శ్రీనివాస్ గౌడ్ వెంటనే వీరికి 50కిలోల బియ్యం, కూరగాయలు అం దించి, ఫుల్ హౌస్ డ్యామేజ్ కింద ఎస్టిఓ ఆఫీస్ లో బిల్లు సమర్పిం చారు. ఆయన వెంట గ్రామ పాలన అధికారులు రమేష్, మహేందర్ పాల్గొ న్నారు.

## రాజకీయ పార్టీల్లో చిన్నదే.. పోరాటాల్లో పెద్దది కమ్యూనిస్టు!!

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

ఇతర రాజకీయ పార్టీలతో పోలిస్తే కమ్యూనిస్టు పార్టీ పరిమాణంలో చిన్నదే అయినా, ప్రజా సమస్యలపై జరిగే పోరాటాల్లో మాత్రం పెద్దదే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో బుధవారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు నాయకులతో పాటు ఐలమ్మ ధైర్యం, దొడ్డి కొమురయ్య బలిదానం ప్రజలకు ప్రేరణగా నిలిచాయని గుర్తుచేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మామిడి పెద్ద బుగ్గయ్య, ఉప్పరబోయిన రామచంద్రం, పల్సం పెద్దయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సీపీఎం, ప్రజా సంఘాల కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామానికి చెందిన రూపని యాదయ్య, రూపని వెంకన్నలతో పాటు పలువురు సీపీఎం, ప్రజా సంఘాలలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. సీపీఎం మండల నాయకుడు కోనేటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకన్న, నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య, రుద్రారపు పార్వతమ్మ, మామిడి హనుమంతు, గణేష్, దేశపాక సైదులు, బొడ్డు నర్సింహ, కోనేటి శివకుమార్, కొత్త స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి హోమం



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 11

సంకటహర చతుర్థి సందర్భంగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వినాయకునికి పంచామృతములతో అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, గణపతి హోమం ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి,ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ మంగమ్మల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గంధం భాస్కర్ వాణి, కడారి జయసుధ శ్రీనివాస్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

### 13న మాస కళ్యాణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 11

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన యాదాద్రి క్షేత్ర పరంపరను అనుసరిస్తూ నార్కెట్పల్లి పట్టణంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భాద్రపద మాస బహుళ అష్టమి నుండి నిర్వహించడం సాంప్రదాయంగా కొనసాగుతున్నది. ఈ సాంప్రదాయంలో భాగంగా ఈ నెల 15న ఉదయం 8 గంటలకు శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహానికి అభిషేకం, సాయంత్రం 7 గంటలకు డోలారోహణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. డోలారోహణానంతరం తీర్థ ప్రసాద గోష్టి,అన్న ప్రసాద వినియోగం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నెల 16 మంగళవారం సాయంత్రం 7 గంటలకు స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమాల ఏర్పాటుకు కమిటీ సభ్యుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు . మాస కల్యాణం శ్రీ శ్రీవారి విద్యాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రతి నెల నిర్వహించే మాస కళ్యాణం ఈ నెల 13న శనివారం రోజు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ తెలిపారు. కళ్యాణం లో పాల్గొనాలనుకున్న దంపతులు మరియు కళ్యాణానికి సహకరించాల నుకున్న భక్తులు కమిటీ సభ్యులకు 8978919500,9949034526 నంబర్లపై సంప్రదించాలని కోరారు. కళ్యాణమనంతరం రూపాని అరుణ పాండవుల దాతృత్వంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఇరువురి కుటుంబాలకు టిపిసిసి నేత రవీందర్ పరామర్శ



కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ గురువారం మండల కేంద్రంలో ఇరువురి కుటుంబాలను పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు. తొలుత పెద్దోనిభావి గ్రామానికి చెందిన పెద్ది బాలనరసింహగౌడ్, రవిగౌడ్ ల తండ్రి పెద్ది వెంకటయ్యగౌడ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన దిగంగత మాజీ సర్పంచ్ ఎరుకల జానయ్య గౌడ్ సతీమణి యర్కల దుర్గమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం వారి కుమారులైన ఎరుకల రవికుమార్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్ లను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరి, నర్సింగ్ దుర్గయ్య, ఎరుకల లక్షీ ్మనారాయణ గౌడ్, నర్సింగ్ లింగయ్య, కొంపెల్లి నరసింహ, చిత్తలూరు లక్షీ ్మకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో

!!ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 11



కేతేపల్లి మండలం ఇందిరమ్మ ఇండ్లు ఇనుపముల గ్రామంలో పరిశీలించిన మండల అధికారి బి శ్రీనివాసరావు, మంజూరు అయిన లబ్దిదారులు వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అధికారులు స్టేజి వైస్ గా ఫోటోస్ తీసి ఆన్లైన్లో లో చేస్తారని ప్రతి సోమవారం లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తున్నారు అని చెప్పారు. మండలం లో మొత్తం 469 ఇండ్లు మంజూరు అయ్యాయని. 347 మార్కౌట్ ఇవ్వడం జరిగింది. అని, బేస్మెంట్ పూర్తి చేసిన వారు196.112 మందికి బేస్మెంట్ బిల్లులు వారి బ్యాంకు ఖాతా లో జమ అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు వెంటనే ప్రారంభించాలని కోరారు. బేస్ మెంట్ పూర్తి చేసిన వారు పంచాయతి కార్యదర్శి తో సంబంధం లేకుండా వారే స్వయంగా యాప్ వారి ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకొని కూడా స్వయంగా ఫోటో క్యాప్చర్ చేయవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఇనుపాముల పంచాయతి కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు డాక్టర్ నల్లగాటి ఆర్థిక సహాయం

కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,



కట్టంగూర్ గ్రామం పరిధిలోని పద్మశాలి కాలనీకి చెందిన ఆకుల ఎల్లమ్మ, అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గోపగాని ముత్తయ్య మరణ వార్తలు తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహాలకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ పూలమాలలు వేసి నివాళుల ర్పించి ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్నరాజ్ వెంట టిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు మరిపెద్ది శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొం డలు, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, చెరుకు వెంకటాద్రి, చింత నాగార్జున, ఊట్కూరి నాగయ్య, తండు సోమయ్య, నిమ్మనగోటీ శివ, బాణాల ఎలమంద, చీరబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది వెంకటయ్య గౌడ్‌కు చిరుమర్తి నివాళులు

కట్టంగూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త,

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దోని బావికి చెందిన పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ తండ్రి పెద్ది వెంకటయ్య దశదిన కర్మకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ లు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మల్లారం మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, నకిరేకంటి నరసింహ, వడ్డే సైదిరెడ్డి, పెద్ది మల్లేష్ గౌడ్, చౌగోని జనార్దన్ గౌడ్, మేడి రాములు, గాదగోని మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు సన్మానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 11

రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత బాలాజీని గురువారం తెలంగాణ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.కవిత, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి లక్ష ్మయ్య, జిల్లా కార్యదర్శి రవీంద్ర నాయక్, ఖమర్ సుల్తానా మరియు కళాశాల సిబ్బంది శంకర్ రావు, మహేశ్, మమత, సాంబయ్య, నడింపల్లి వెంకటేశ్వర్లు, అంజిబాబు, వెంకటేష్, తేజస్విని, అస్మా విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న జిల్లా కేంద్రంలో కుక్కల దత్తత కార్యక్రమం

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 11 :



ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతో పాటు, వ్యాక్సినేషన్, కుక్కల పట్ల ప్రేమ, దయ చూపించే వారికి నల్లగొండ జిల్లాలో ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయని, అయితే దీనికి ఒక శాస్త్రీయ పరిష్కారం లో భాగంగా నల్లగొండ జిల్లా యంత్రాంగం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ,కుక్కల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించడం, కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఒకవేళ కుక్క కరిస్తే వాక్సినేషన్ తీసుకోవడం, రేబిస్ వ్యాధి సోకకుండా చూసుకోవడం , వంటి జాగ్రత్తలను ఒకవైపు తెలియజేస్తూనే కుక్కల పట్ల దయ,కరుణ చూపే విధంగా ఎవరైనా కుక్కల ప్రేమికులు ఉన్నట్లయితే వారికి వీధి కుక్కలను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 13 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ సమీపంలో ఉన్న రామ్ నగర్ మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. గత రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ మున్సిపాలిటీలో 13వ తేదీ ఉదయం 7 గంటలకు రామ్ నగర్ మున్సిపల్ పార్కులో నిర్వహించే కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలని కోరారు. కుక్కలు కావాల్సినవారు మున్సిపల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా ప్రతి ఒక్కరు వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వల్ల కుక్కల దాడి నుండి తప్పించుకోవచ్చుని, ఇతర ప్రాంతాలకు ఇతర దేశాలకు చెందిన కుక్కలను పెంచుకోవడం ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటు పడడం కష్టం కాబట్టి ఇండియన్ కుక్కలని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. 13వ తేదీ సుమారు 50 కుక్కలు దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుండగా, ఇంకా ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 100 కుక్కల వరకు దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ మాదిరిగానే నల్గొండలో పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 40 వేల కుక్కలు నల్గొండ జిల్లాలో ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో "సేవా పఖ్వాడా" జిల్లా కార్యశాల

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 11




:ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న సేవా పఖ్వాడా కార్యక్రమం, సెప్టెంబర్ 17న నిర్వహించబోతున్న హైదరాబాద్ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకల గురించి గురువారం బిజెపి నల్గొండ జిల్లా కార్యాలయంలో సేవా పఖ్వాడా కన్వీనర్ మండల వెంకన్న అధ్యక్షతన జిల్లా కార్యశాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా పదాధికారులు, సేవా పఖ్వాడా మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, మండల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. సేవా పఖ్వాడా కార్యక్రమం అన్ని మండలాల్లో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనతో పాటు రక్తదాన ప్రాముఖ్యత, సేవా కార్యక్రమాల ఆవశ్యకత వివరిస్తూ మనం నిర్వహించే కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిని కలిగించాలన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అనునిత్యం దేశ సేవలో ఏ విధంగా అయితే నిమగ్నమై ఉన్నారో బిజెపి కార్యకర్తలు కూడా ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందించడంలో మరియు వారి హక్కులను కాపాడడంలో ఎల్లప్పుడూ ముందుండి పోరాడాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపిని ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని అలాగే కార్యకర్తలు పోటీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకన విధానాన్ని తప్పు పడుతూ, సాంప్రదాయ పద్ధతిలో పునః మూల్యాంకన చేయవలసిందిగా తెలంగాణ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి, విద్యార్థుల పక్షాన హై కోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ పోతెపాక లింగస్వామి, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, వనం నరేందర్ రెడ్డి, మైలం నర్సింహ, పకీరు మోహన్ రెడ్డి, దేవేందర్, జిల్లా కార్యదర్శులు అనిత, వెంకటేశ్వర్లు గౌడ్, బాలాజీ నాయక్, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలను నివారించ వచ్చు

### ప్రజలు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త సెప్టెంబర్ 11



గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో టైఫాయిడ్ జ్వరాలపై సమీక్ష నిర్వహించారు. తాగునీరు,మల బ్యాక్టీరియా ద్వారా టైఫాయిడ్ రావడానికి అవకాశం ఉందని, జిల్లాలో డెంగ్యూ జ్వరాలు తగ్గి టైఫాయిడ్ జ్వరాలు పెరుగుతున్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. పరిశుభ్రత లోపించడం కారణంగానే టైఫాయిడ్ వస్తున్న విషయాన్ని వైద్యాధికారులతో పాటు, సంబంధిత శాఖ అధికారులు గుర్తించాలన్నారు. ఇందుకుగాను పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా చూడాలని, ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగిన తర్వాతే వండడం, పూర్తిగా వండిన తర్వాత తినాలని, హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు భోజనానికి ముందు, తర్వాత ,టాయిలెట్ వెళ్లిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా గోర్లు తీసుకొనేలా అవగాహన కల్పించాలని చెప్పారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో, అలాగే ప్రజలు సైతం కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడం, తాగునీటి వనరుల లో బ్లీచింగ్ పౌడర్ కలపడం వంటివి చేపట్టాలన్నారు. గ్రామాలలో ఎంపీడీఓలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులకు ఎంపీడీఓ నంబర్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. డాక్టర్లు వారి పరిధిలో టైఫాయిడ్ జ్వరాలు నమోదు కాకుండా ఒక్క టైఫాయిడ్ కేసు కూడా లేకుండా చూడాలని ఆదేశించారు. జ్వరాలు వచ్చినప్పుడే ముందే గుర్తించి పరీక్షలకు పంపించాలని, వైడల్ టెస్టులు తప్పనిసరిగా చేయాలని, మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టైఫాయిడ్ రాకుండా చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. జిల్లాలో టైఫాయిడ్ కేసులు నమోదుకు కాకుండా చూసే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిసిహెచ్ఎస్ మాతృనాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజకుమార్, సాంఘిక సంక్షేమ అధికారి శైలజ, డాక్టర్ వందన, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నేడు వల్లాల గ్రామంలో అమరవీరుల పైలాన్ ఆవిష్కరణ

శాలిగౌరారం, ప్రభాతవార్త సెప్టెంబర్ 11 :

రజాకారుల చేతుల్లో హత్యకు గురైన బాలయోధుల జ్ఞాపకార్థం నిర్మించిన పైలాన్ ను శుక్రవారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో మంత్రులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించనున్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో 77 ఏళ్ల క్రితం జరిగిన సంఘటన చరిత్ర పుటల్లో చిర స్థాయిగా నిలిచిపోయింది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించగానే యావత్ దేశ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ క్రమంలో దేశ స్వేచ్ఛ కోసం ఎంతో మంది పోరులు రజాకారుల చేతుల్లో ప్రాణాలు అర్పించారు. అలాంటి సంఘటనే నల్గొండ జిల్లా వల్లాల గ్రామంలో 1948 ఆగస్టు 15 చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 10మంది బాలయోధులు జాతీయ జెండాను ఎగురవేయగా రజాకార్లు ఆ 10 మందిని నిర్దాక్షి ణ్యంగా హత్య చేశారు. అలాంటి మరచిపోయిన రక్త చరిత్రలో ఒకటి వల్లాల గ్రామం. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంత రావు ఆధ్వర్యంలో స్థూపం నిర్మించి ఆ 10మంది పేర్లను శిలాఫలకంపై రాయించారు. అప్పటి బాల యోధుల వీరత్వాన్ని ఇప్పటికీ గ్రామ ప్రజలంతా గర్వంగా చెప్పుకుంటారు. రజాకారుల చేతుల్లో హత్యకు గురైన బాల యోధుల పైలాన్ ను ఈనెల 12న సాయంత్రం 4 గంటలకు ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు, పిసిసి సెక్రెటరీ విశ్వనాథన్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులంతా హాజరుకానున్నారు.

## తెలంగాణ భూముల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా కాశిమల్ల విజయ్ కుమార్

నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 11 :



తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన కాశిమల్ల విజయ్ కుమార్ గురువారం నియామకమయ్యారు. సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోదుకొండ్ల ప్రవీణ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా విజయ్ కుమార్ ను నియామకం చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోదుకొండ్ల ప్రవీణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## యాంత్రీకరణతో వ్యవసాయంలో అధిక లాభాలు

చింతపల్లి,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):

గ్రామాలలోని రైతులు యాంత్రీకరణద్వారా వ్యవసాయంలో పెట్టుబడివ్యయం తగ్గించి లాభాలు పెంచాలనే లక్ష్యంతో ఆధునిక పరిస్థితుల్లో రైతులు యాంత్రీకరణతో అధిక లాభాలు పొందవచ్చని మహీంద్రా ట్రాక్టర్స్ జీఎం అమర్నాథ్ అన్నారు.గురువారం చింతపల్లి మండల కేంద్రంలో మహీంద్రా ట్రాక్టర్షోరూం ఆధ్వర్యంలో వెంకటరమణ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్వారి సహకారంతో మెగా హార్వెస్టర్ కస్టమర్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహీంద్రా ట్రాక్టర్స్ జీఎం అమర్నాథ్ హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరతను నివారించేందుకు రైతులకు వ్యవసాయ వాహన,యంత్ర పరికరాలు మహీంద్రా అందుబాటులోకి తేవడం శుభపరిణామమన్నారు. తక్కువ ధరకే రైతులకు వ్యవసాయ యంత్రాలు అందడంద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు.నేటి పరిస్థితుల్లో కూలీల కొరత అధిగమించడానికి రైతులు యాంత్రికలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.మహీంద్రా మినీ ట్రాక్టర్లతో గుంటుక,దంతేతోపాటు ఎరువులు వేసుకునే యంత్రాలు,పురుగు మందులు పిచికారీ చేసుకునే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని,వాటి ద్వారా కూలీల కొరత తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించి అధికలాభాలు పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎం బాలకృష్ణ,ఎంప్లాయిమెంట్ హెడ్ పాండా,క్లస్టర్ మేనేజర్ సురేష్,టీం లీడర్స్ వెంకటేష్,శ్రవణ్,రైతులు,కస్టమర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావుభూదాన్**

*పోచంపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని జూలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం లో పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. రోజు మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా లేదా ప్రతిరోజు ఆహారం రుచికరంగా ఉంటుందా, మీకు సరిపోను పెడుతున్నారా లేరా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించాలని ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిలు పంపిణీ చేస్తామని, ఈ స్కూల్ నుండి కూడా విద్యార్థులు సైకిల్ తీసుకుంటారా లేదా అని విద్యార్థులు అడిగారు.



ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించే విద్యార్థి విద్యార్థులకు సైకిల్ లను అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది.




## జాతీయ రహదారి పై లారీ బోల్తా

*బీబీనగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*



హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి లోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గూడ్స్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కెప 51ఏఏ 3125 గల లారీ వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న సమయంలో బీబీనగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ సుఖశాంత్ దేవాలే కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారి పై లారీ బోల్తా పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, జాతీయ రహదారి సిబ్బంది కలిసి బోల్తా పడాలని పక్కకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# రాబోయే విద్యా సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**



*భువనగిరి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

రాబోయే విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కళాశాలల నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపాలని రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు. గురువారం మినీ మీటింగ్ హాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని, ఈ సమయంలోనే భవిష్యత్ ఉన్నత విద్యకు బాటలు వేయబడతాయని గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అడ్మిషన్లు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి, రెండవ సంవత్సరాల వారీగా ఫలితాలు మెరుగుపడేలా టీచర్లు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ ప్లాన్ రూపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సమావేశంలోజిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, కేజీవీబీ ప్రిన్సిపాళ్లమోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ల, సంక్షేమ కళాశాలల ప్రిన్సిపాళ్ల. తదితరులు పాల్గొన్నారు

## దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

*అడ్డగూడూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*



భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఆదేశించారు. గురువారం అడ్డగూడూరు తహసీల్దార్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం తహశిల్దార్ శేషగిరిరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



నేటి యువత చేనేత రంగంలో వస్తున్న సరికొత్త ఆలోచన, డిజైన్లతో నూతన వస్త్రాలను తయారు చేసి ఆర్థిక ప్రగతి సాధించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్, గూడ పవన్‌లతో పాటు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందుకున్న కొలను శంకర్‌లను వారి ఇండ్లకు వెళ్లి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన డిజైన్లు, రంగులతో వస్త్రాలను తయారు చేయాలన్నారు. పుట్టపాక గ్రామానికి చేనేత రంగంలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, డిఓ రాజేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, సిడిపిఓ రమాకాంత్, మాజీ సర్పంచు భాస్కర్, పద్మశ్రీ గజం గోవర్ధన్, చేనేత రంగాలకు చెందిన ప్రతినిధులు తదితరులున్నారు.

## ఇంట్లో చోరీ నిందితుడు అరెస్ట్

*దేవరకొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*




పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఏప్రిల్ నెలలో చోరీకి పాల్పడిన నిందితుని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుని నుంచి రూ. 250,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పి మోనిక వివరాలు వెల్లడించారు. హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న రాపోతు రమేష్ ఇంటికి తాళం వేసి తమ పనుల నిమిత్తం బయటికి వెళ్లి తిరిగి రాగా పట్ట పగలు సుమారు 2 తులాల పైగా బంగారం, రూ. 6 లక్షలు ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణం, కమ్మన్ చెట్ల వీధికి చెందిన వడ్డేపిట్ల గంగాధర ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. నిందితునిపై 100 పైగా దొంగతనం కేసులు ఉన్నట్లు పలుమార్లు జైలుకు వెళ్లినట్లు తెలిపారు. కేసును చేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ పి. వెంకట్ రెడ్డి, ఎస్సై లు వి. నారాయణరెడ్డి, మోనిక, పోలీస్ సిబ్బంది సతీష్, అంజయ్య ,సింహాద్రి , చాంద్ పాషాను ఏఎస్పి అభినందించారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి**

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన ప్రగతి నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ని విరమించుకోవాలని గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రగతి నగర్ లో బొక్క లక్ష్మయ్య ఇంటి పైన సెల్ టవర్ నిర్మిస్తున్న టవర్ వల్ల వచ్చే రేడియేషన్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రజాభిప్రాయ నిర్ణయం మేరకు నిర్మాణాన్ని వెంటనే ఆపాలని, ఇప్పటికే బిగించిన మిషన్లను వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు, లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాంపల పాపిరెడ్డి, బంగారి రామస్వామి, గౌరీ శంకర్, శ్రీకాంత్, గుర్రాల శ్రీశైలం, రాజేశ్వర్, బర్ల వెంకటేష్, వల్లదాసు అంజయ్య, కొత్త లలిత, ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రజక వృత్తి సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీం తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక గౌడ కులస్తులకే వైన్స్ లు కేటాయించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)

వైన్స్ ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం స్థానికులైన గౌడ కులస్తులకే వాటిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. రిజర్వేషన్ సాకుతో ఇతర ప్రాంతాలకు చెందిన ఆర్థికస్థితి మంతులు భారీ స్థాయిలో టెండర్లు వేసి ఈ ప్రాంత వాసులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి స్థానికులకే వైన్స్ టెండర్ లు దక్కేలా చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన



వారిలో గౌడ సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు గౌడ్, సురకారపు ఉదయ భాస్కర్ గౌడ్, పెద్ది సైదులు గౌడ్, ఐతగోని సత్యం గౌడ్, పాండు గౌడ్, మహేష్ గౌడ్, పోల గాని మహేష్ గౌడ్, అంతటి రాములు గౌడ్ లక్ష్మయ్య గౌడ్, వెంకన్న గౌడ్, చౌగాని బిక్షం గౌడ్, ఏడుకొండలు గౌడ్, బెజవాడ దుర్గాప్రసాద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్. ఐల వెంకన్న గౌడ్ తదితరులు ఉన్నారు.




## ఏఐ సాంకేతికతతో వైద్యరంగంలో విప్లమాత్మక మార్పులు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):

వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవే లక్ష్యంగా కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన వైద్యసేవనందించేందుకు స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏ ఐ సాంకేతికతతో పని చేసే వినూత్న మైన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్). జిల్లా ఉపవైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న రైస్ మిల్లులలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడేలా మొబైల్ ఎక్స్ రే మిషన్ ను అందించడం అభినందనీయమన్నారు.ఏఐ సాంకేతికతతో వైద్యరంగంలో విప్లవాత్మ కమైన మార్పు వస్తున్నాయని అందుకు అనుగుణంగానే వైద్య సేవలను విస్తృత పరచాలన్నారు.మండలంలోని బాధలాపురంలో ఉన్న స్థానిక రైస్ మిల్లు లో మిషన్ ను ప్రారంభించి అందులో గల 30 మంది కార్మికులకు ఎక్స్ రే లు తీసి సత్వరమే వాటి



రిపోర్టు ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి( బాబి), రే పాల అంతయ్య. గుడిపాటి శ్రీనివాస్,మధుసూదన్, ఆలగడప వైద్యాధికారి డాక్టర్ మోహిద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఆశ వర్కర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త



మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ని గురువారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పరామర్శించారు. భార్గవ్ తల్లి మల్లీశ్వరమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, అమెరికాలో ఉన్న కుటుంబ సభ్యుల రాకకోసం నార్కెట్ పల్లి కామినేని ఆసుపత్రిలో ఆమె పార్థివ దేహాన్ని భద్రపర్చారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడలోని భార్గవ్ ఇంటికి వెళ్లి మల్లీశ్వరమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మహిమూద్, ఖాదర్, గోవింద్ రెడ్డి, బాబ్జి తదితరులు ఉన్నారు

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

మోతె, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త...



మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో సురక్ష ఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 260 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, అందులో 65 మందిని వివిధ శస్త్రచికిత్సల కోసం సిఫార్సు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సురక్ష ఎన్జీవో జనరల్ మేనేజర్ గద్దం సాంబశివరావు మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం సహకారం అభినందనీయమని, సురక్ష డైరెక్టర్ శ్యామ్యూల్, కామినేని హాస్పిటల్ మేనేజర్ మురళీకృష్ణ బృందం అందించిన సేవలు ప్రసాద్ ప్రశంసనీయమన్నారు.ఈ హెల్త్ క్యాంప్లో పాఠశాల కరస్పాండెంట్ జానీ మియా, ప్రిన్సిపాల్ సఫియా, డైరెక్టర్ అబ్దుల్ ఆజాద్, సయ్యద్ మియా, సైదులు, రాములు, నర్సయ్య, పుల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

### ఓ కేసు విషయంలో కోర్టుకు హాజరు కాకపోవటమే కారణం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త

దామరచర్ల ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న అలివేలు మంగపై కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేయడంతో గురువారం ఆమెను పోలీసులు మిర్యాలగూడ జిల్లా అదనపు కోర్టులో హాజరు పరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్ల మండల పరిధి లోని దిలావర్ పూర్ గ్రామ కార్యదర్శిగా ఉన్నటువంటి బేకుల శ్రీనివాస్ 2021 లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అయితే ఆ ఉద్యోగి బెనిఫిట్స్ విషయమై శ్రీనివాస్ కుమార్తెతో పాటు మరో మహిళ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విషయమై కోర్టు వాయిదాలకు ఆ ఎంపీడీవో హాజరు కాకపోవటంతో ... ప్రభుత్వ ప్లీడర్ గౌరవ న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా వారెంట్ ఇష్యూ చేశారు. దీంతో పోలీసులు ఆమెను కోర్టులో హాజరు పరచగా వ్యక్తిగత పూచీకత్తు పై వదిలేశారు.

## కమిషనర్ స్పందన

### సమస్యల పరిష్కారం

### స్థానికుల హర్షం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త

వార్డు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సత్వరం స్పందించి సమస్యలు పరిష్కారం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వివరాలు పరిశీలిస్తే...25వ వార్డు రాఘవేంద్ర కాలనీలోని బాలాజీ అపార్ట్మెంట్ వద్ద డ్రైనేజ్ కాలువలో వ్యర్థాలు పూడికపేరుకు పోయి స్థానికులు ఇబ్బంది పడుతుండగా, వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన కమిషనర్ తక్షణమే డ్రైనేజీ పూడిక సమస్య తొలగింపచేశారు. కమీషనర్ స్పందనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సత్తార్ శ్రీనివాస్ రాథోడ్, యశ్వంత్.చిన్న రాజు. శంకర్ తదితరులు పాల్గొన్నారు



## తప్పిన పెను ప్రమాదం

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ (ప్రభాతవార్త



భువనగిరి జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం నారాయణపురం వెళ్లేమార్గంలో చోటు చేసుకుంది. బస్సు డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ డిపో కి చెందిన టీజీ.05జెడ్0045 నంబర్ ఆర్టీసీ బస్సు నల్లగొండ నుండి చౌటుప్పల్ కి వెళ్ళే సమయంలో జనగాం వద్ద ముందుగా వెళ్తున్న కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో బస్సు రోడ్డు పక్కకు ఒరిగింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులుసురక్షితంగా బయటపడ్డారు. కారును తప్పించబోయే క్రమంలో బస్సు అదుపు తప్పడానికికారణమని ప్రయాణికులు తెలిపారు. బస్సులో 100 మంది కి పైగా ప్రయాణికులు ఉన్నారు.కానీఅదృష్టవశాత్తూ బస్సులో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా, తృటిలో పెను ప్రమాదంతప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులకు తాళలేక దంతూర్ గ్రామానికి చెందిన వ్యక్తి గులకల మందు తాగి వ్యక్తి మృతి, స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దంతూరు గ్రామానికి చెందిన దోటి నాగరాజు (43) కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణంగా బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి గులకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన పేదలకు లబ్ది

మాడుగులపల్లి, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వంలోనె నిజమైన పేదలకు లబ్ది చేకూరాలని అందని,ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగాతీసుకొని,పేదలకోసం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు మండలంలోని పాములపాడు గ్రామంలో భూమి పూజచేసి పనులను ప్రారంభినట్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా లబ్దిదారులు, వెంకటేష్,మమత,వీరారెడ్డి సతీష్,వెంకటమ్మ,సుదీప్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మంద్రా గిరి యాదవ్,పోలిశెట్టి ఉపేందర్,కళింగ రెడ్డి,రావు వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ మొదలగువారున్నారు.

# గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలి



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*

హుజూర్ న గర్ మండలంలోని గ్రామాల సమస్యలను పరిష్కరించి ప్రజ లు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ లు అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసి ల్దార్ నాగార్జున రెడ్డి కి అందించా రు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 10 వరకు ప్రజా సమ స్యలపై పార్టీ గ్రామాలలో నిర్వ హించిన సర్వేలో వచ్చిన సమ స్యలు పరిష్కరించాలని కోరారు. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల వల్ల మండల వ్యాప్తంగా గ్రామాలలో వర్షపు మురుగు నీరు డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో రోడ్లపై పారుతు ఇళ్లల్లో కి వచ్చి ప్రజలు ఇబ్బందు లు పడ్డారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇండ్లు, అధికార పార్టీ కార్యకర్త లకు మాత్రమే ఇస్తున్నారని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సొంత ఇంటి జాగా లేని పేదవా రికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కార్మికు లకు ఏడాదికి రూ 12 వేలు ఇస్తామన్న హామీని వెంటనే అమ లు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళ లు, వికలాంగులు, చేతి వృత్తి దారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల మొత్తాన్ని రూ 4 వేలకు, వికలాంగులకు రూ 6వేలకు పెంచాలని కోరారు మహిళలకు రూ 2500 వెంటనే అమలు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వంలో పల్లె దవాఖానాలు నిర్మాణం చేపట్టా రు కానీ అవి పూర్తి కాలేదు వాటి ని వెంటనే పూర్తి చేసి అక్కడ డాక్టర్లను అందుబాటులో ఉంచా లన్నారు. ఇటీవల కురిసిన వర్షా లు వల్ల విష జ్వరాలు, డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు వస్తున్నాయని వెంటనే ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంప్ లు నిర్వ హించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత తొలగించి ఖాళీ పోస్టు లను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు చందాల, బిక్షం సిద్ధల వెంకట య్య షేక్, ఖాసిం, షేక్ సైదా కొప్పుల, నాగమ్మ మదూరి రి నరసింహ చారి, ఆవుల. సైదు లు నెట్టి, వెంకటేశ్వర్లు చింతకుం ట్ల, సైదయ్య, మీగడ, రాములు తంగేళ్ల, గోపరాజు, బుద్ధి బాల సైదులు, తేనె. సీతారాములు, అన్నపు నేని మాధవరావు చీకూరి తిరపయ్య, శ్రీరాములు, శ్రీను, బుజ్జి, బాబు భాస్కర్, నరేష్, సిద్దు, అంజి హరీష్, మల్లమ్మ, వెంకటమ్మ, రాము లమ్మ, సైదమ్మ, పద్మ పాల్గొన్నారు.




## తెలంగాణ విలీనంలో సిపిఐ కీలక పాత్ర



*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

భారతదేశంలో హైదరాబాదు రాష్ట్రాన్ని విలీనం చేయడంలో సిపిఐ పార్టీ ది కీలక పాత్ర అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు, గురువారం నేరేడుచర్ల మండలం గంటవారిగూడెంలో తెలంగాణ సాయుధ పోరాట ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదాని అన్నారు, 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయకుండా అడ్డుకున్న నాటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆగడాలను ప్రతిఘటించి సిపిఐ పార్టీ నాయకత్వంలోని మద్దూమ్ మొయినుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి రావినారాయణరెడ్డి లాంటి అనేకమంది వీరులు పిలుపునిచ్చిన పోరాటాన్ని అందుకొని ఐదువేల మంది సిపిఐ పార్టీ కార్యకర్తలు నవ యువ కిశోరాలు చేసిన ప్రాణ త్యాగం వల్లనే నేడు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం విలీనం అయిందని ఈనాడు తెలంగాణలోని 33 జిల్లాల ప్రజలు మేము భారతీయులు అని గుండె మీద చేయి వేసుకుని చెప్పడానికి ప్రధాన కారణం సిపిఐ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కటికోల వెంకన్న చందమళ్ళ నవీన్ సంతోష్ తోట రమేష్ వంగాల శేఖర్ రెడ్డి సోమ గాని ప్రసాద్ రావుల ఉపేందర్ సోమ గాని వెంకటేశ్వర్లు బత్తిని శ్రీనివాస్ సోమ గాని నాగేందర్ లు పాల్గొన్నారు

## విద్యార్థులు జీవితంలో గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలి: కలెక్టర్



*చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 11:*

ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల జీవితంలోనే గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పరిశీలనలో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.!!ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి లో జరుగుతున్న సైన్స్ క్లాసు సందర్శించి, విద్యార్థుల యొక్క నోట్ బుక్స్ ను పరిశీలించారు. నిజ జీవితంలో ఉపయోగపడే వాటి బేసిక్ కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జీవితనికి పదో తరగతిలోనే పునాది బలంగా వేసుకోవాలని సూచించారు. పదవ తరగతి ఆధారంగానే ఇంటర్, డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి వేరు వేరు లైఫ్ స్టైల్స్!!ఉంటాయని దానికి తగట్టుగా సరైన దారిని ఎంచుకోవాలని సూచించారు. పదవ తరగతిలో వార్షిక పరీక్షలకి ప్రణాళికలు తయారు చేసుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు. అంతే కాకుండా భోజన మెనూ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, ఆర్ ఐ లు వాసుదేవరావు, ఆత్రేయ, అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

## ఎరువుల కోసం వచ్చిన రైతుకు గుండెపోటు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ కి యూరియా కోసం వచ్చి లైన్ నిలబడిన పట్టణంలోని గోవిందపురం కు చెంది న కుడి తొట్టి స్వామి అనే రైతుకు అక స్మాత్తుగా గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కింద పడి పోగా అక్కడే డ్యూటీ నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నరేష్ వెంట నే స్పందించి అతనికి సిపి ఆర్ చేసి ప్రాణాలను కాపాడి రక్షి ంచా డు. దీంతో అక్కడున్న స్థానికులు, రైతులు సహకార సంఘం సిబ్బంది కానిస్టేబుల్ నరేష్ ని అభినందించారు

## గుంతల మయము, బురద నీటితో ప్రజల ఇక్కట్లు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో సిపిఎం పార్టీ కార్యాలయం రహదారి గుంతల మాయమై బురద నీటితో నిండి ఉండడం వలన ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు, ఈ రహదారి సిమెంట్ రోడ్డు అయినప్పటికీ సిసి మొత్తం కోల్పోయి గుంతల మాయమైంది, తరచూ కురుస్తున్న వర్షాలతో ఈ గుంతలలో వర్షపు నీరు నిలిచి ఉండడంతో పాదచారులు వాహన చోదకులు ప్రయాణించలేకపోతున్నారు, స్థానిక ప్రధాన కూడలి నుండి ఈ ప్రాంత ప్రజలు వివిధ పనుల నిమిత్తము నిత్యం వెళుతుంటారు గుంతల మయము బురద నీటితో రహదారి ఉండడం వలన తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, రహదారి పరిస్థితిని గమనించి తాత్కాలికంగా కంకర పొడి తో పూడ్చి వేసినప్పటికీ కురుస్తున్న వర్షాలకు తిరిగి గుంతల మాయమైంది, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## అనంతమ్మకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, సోషల్ మీడియా వారియర్ పసుపులేటి నరసింహారావు తల్లి అనంతమ్మ ఇటీవల అనారోగ్యంతో



మృతి చెందగా గురువారం దశదిన కర్మ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు కుటుం బాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, గరిడేపల్లి మండల అధ్యక్షులు గగులోత్ కృష్ణా నాయక్,హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్న బోయినసైదులు, మాజీ ఎంపీటీసీ యల్లబోయిన లింగయ్య యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్,హుజుర్ నగర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి లంకెపల్లి నాగార్జున, లకుమల్ల రవీందర్, బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, మాజీ సర్పంచులు పల్లె పంగు నాగరాజు, వెంకట లక్ష్మి, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీను, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పెరుమాళ్ళ సతీష్, తెలబాటి నరేష్, మంగళపల్లి సతీష్, జోజి, రవీందర్, ఆకుల జగతయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తును కోల్పోవద్దని ఇంపాక్ట్ ట్రైనర్ యాంటీ నార్కోటిక్ సోల్జర్ హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత ,ఇంపాక్ట్ ట్రైనర్ సరికొప్పుల నాగేశ్వరరావు లుఅన్నారు, బుధవారం అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సూచనలు ఇచ్చారు. భవిష్యత్తు ఉన్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితంలో సర్వం కోల్పోతారని,.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా విద్యనిభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. సమయం చాలా విలువైనదని రోజులో ఉండే 24 గంటలలో 7 గంటలు అమ్మ నాన్నలతో ఆటపాటలతో గడపాలని 8 గంటలు నిద్రపోవాలని మిగతా 9 గంటలు చదువుకు కేటాయించాలని సూచించారు, మంచి నడవడిక గల విద్యార్థులుగా బావి భారత పౌరులుగా ఉన్నత స్థానంలో ఉంటే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలక సైదిరెడ్డి ట్రైనర్ కొత్త లక్ష్మణ్ ఉపాధ్యాయులు జానకి రాములు యాకూబ్ జనార్ధన్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో అలుపెరుగనిపోరాటం

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు
గోదా శ్రీరాములు**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా గురువారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు భారతకమ్యూనిస్టు పార్టీ గోదా యాదగిరి స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, సైదాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు రాపోల్ కొండల్ రెడ్డి, ముత్యంరెడ్డి,దుంబాల రాంరెడ్డి స్మారక చిహ్నం వద్ద,ధర్మారెడ్డి గూడెం కాచారం చౌరస్తాలో స్వాతంత్ర సమరయోధుల స్మారక చిహ్నాలు పరెడ్డి చెన్నారెడ్డి, కల్లూరు భద్రారెడ్డి,దుంపల మల్లారెడ్డి,జంగంపల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు శివరాత్రి మల్లయ్య,స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోదా శ్రీరాములు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల యొక్క విముక్తి కోసం



జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేడు కేంద్రాన్ని పాలిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంలా చిత్రీకరిస్తున్నారు. చరిత్ర ఒక రకంగా ఉంటే పబ్బం గడపడం కొరకు చారిత్రాత్మకమైన పోరాటాన్ని వాడుకోవడం ప్రజలు సహించరని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి యువతకు తెలిసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ సాగించినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల ఐదు వందల మంది కమ్యూనిస్టు నాయకుల యొక్క బలిదానాలతో ముదు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత చరిత్ర కమ్యూనిస్టులది తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలనను ఎంత సమర్ధవంతంగా నిర్వహిస్తాఉన్నదో సెప్టెంబర్ పదిహేడవ తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,బండి జంగ మ్మ,పెరబోయిన మహేందర్,సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,సిపిఐ పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సహాయకార్యదర్శి పేరబోయిన బంగారి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శి ఆరె పుష్ప, మూనుకుంట్ల నరసమ్మ, కోకల రవీందర్, అనంతుల నరసింహ, ముక్కర్ల పెంటయ్య,కంబాల వెంకటేష్, పాకాలపాటి రాజు,నందవెంకటేష్,సిద్ధులు,నిమ్మతోట బిక్షపతి, మాటూరి మల్ల య్య,బింగి నరహరి,స్వామి,తోట రాములు,బద్దిశెట్టి సత్తిబాబు,పొన్నబోయిన వెంకటేష్,బొమ్మిడినరసింహ,తదితరులుపాల్గొన్నారు.

## హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా తీసుకోవాలి


**ఆలేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ సూచించారు. నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి ) లో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే సిబ్బంది తాను చేస్తున్నటువంటి పనిలో భాగంగా తెలిసో తెలియకనో వృత్తిలో భాగంగా హెపటైటిస్ బి బారిన పడే ఆస్కారం ఉంటుందన్నారు. ఆస్పత్రిలో పనిముట్లు, సిరంజలు, బెడ్లు, ఫ్లోరో, ఇతర కలుషిత వ్యర్థాలను తాకినప్పుడు ఈ వ్యాధి బారిన పడితే సిరోసిస్ (కాలేయం పనిచేయక), కాలేయ క్యాన్సర్ సోకే వీలుందని చెప్పారు. అందువల్ల హెల్త్ కేర్ సిబ్బంది అందరూ ముందస్తుగా హెపటైటిస్ బి వాక్సినేషన్ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క సిబ్బంది హెపటైటిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని కోరారు. జిల్లాలో మొట్టమొదటగా ఆలేరు కమ్యూనిటీ ఆసుపత్రిలో ఈ హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రోగ్రాంను ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలోని



మిగతా అన్ని ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ వ్యాక్సినేషన్ మూడు డోసుల్లో ఉంటుందని, ప్రస్తుతం విచ్చేయ డోసు జీరో డోస్ అని, మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయాన్ని అనుకూలంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోగ్రామ్ పర్యవేక్షణ అధికారిని డాక్టర్ సాయి శోభ మాట్లాడుతూ. సిబ్బందికి ఉన్న అపోహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్,జిల్లా ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఏ. వీణ హెల్త్ ఎడ్యుకేటర్ బోనగిరి సత్యనారాయణ, జిల్లా ఎపిడిమాలజిస్ట్ నర్సింహా, హెచ్ ఇ ఓ యాకయ్య, వైద్యులు, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## నవోదయ పాఠ్యపుస్తకాలు పంపిణీ

**రాజాపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



రాజపేట మండలం పుట్టగూడెంతండా లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవతరగతి విద్యార్థులకు 6వ తరగతిలో జవహర్‌లాల్ నవోదయ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేయించి నవోదయ పాఠ్య పుస్తకాలు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ రాంజి నాయక్ చౌహాన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఅయన మాట్లాడారు.మధ్యాహ్న బోజనం చేశారు.

## పిడుగుపాటుకు లేగ దూడ మృతి

**రాజాపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
పిడుగుపాటుకు లేగ దూడ మృతి చెందిన సంఘటన రాజాపేట మండలం లోని సోమారం గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జెల్ల రాజశేఖర్ గౌడ్ తన వ్యవసాయ బావి వద్ద పశువులను రోజులాగే కట్టివేసాడు. సాయంత్రం నుండి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురియడంతో సమీపంలో అస్మాత్తుగా పిడుగు పడగా లేగ దూడ మృతి చెందింది. సుమారు 30 వేల రూపాయల నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## మండల మహాసభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ఈనెల 12న కల్లుగీత కార్మిక సంఘం 9 వ మండల మహాసభను తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మికు లు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్ మూర్తి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో సభ నిర్వహిస్తున్నట్లు ఇట్టి సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు గౌడ్ ,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కృష్ణయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ లు హాజర వుతున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్క గీత కార్మికుడు సైనికుని వలె వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## కోదాడ నుండి తిరుమలగిరి కి పాదయాత్ర

**కోదాడ ,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణము నుండి జగ్గయ్యపేట మండలం కృష్ణాజిల్లా తిరుమలగిరి శ్రీశ్రీశ్రీ వెంకటే శ్వర స్వామి వారి సన్నిధికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు కిట్టు మిత్రమండలి కన్వీనర్ ముశం రవి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ నెల 17వ తారీకు ఏకాదశి బుదవారం తెల్లవారుజామున 3: 30 నిమిషాలకు పాద యాత్ర బృందం శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి బయలుదేరుతుందని తెలిపారు.ఆసక్తి ఉన్న భక్తులు ఇట్టి పాదయాత్రలో పాల్గొనవలసిందిగా కోరారు.పాదయాత్రలో అల్పాహారం, మంచినీళ్లు, ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులు పసుపు రంగు దుస్తులు,వారి సౌకర్యార్థం పాద రక్షకులు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 98493 54654 సంప్రదించవలసిందిగా కోరారు.




## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం:ప్రభుత్వ విప్

**ఆలేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం ఆలేరు మండలం శ్రీనివాసపురం శివాలల్ తండా,మందనపల్లి,టంగుటూరు,శారజీపేట,శర్బనాపురం, రాఘవపురం గ్రామలల్లో ఎనర్జీఎస్ నిధులతో సీసీ రోడ్లను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ తేల్చిన తర్వాతనే ఎన్నికల్లోకి వెళ్తామన్నారు.ఆలాగే రైతుల అభివృద్ధి కోసం నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నియోజకవర్గంలోని గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కింది అన్నారు.మరొక గ్యారెంటీ అతి త్వరలో సహకారం కానున్నదని తెలిపారు. చట్టసభలలో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,మండల అధ్యక్షుడు కొండ్రాజు వెంకటేశ్వర రాజు, ఎంపీపీ గంధమల్ల అశోక్,మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు చౌడబోయిన మహేందర్,కేతావత్ నరేష్, నోముల వెంకటేష్, కాంతి నాగరాజు,మద్దూరి ఐలయ్య,బుగ్గ నరేష్ ,మధు, భాస్కర్, జహంగీర్, విక్రమ్,తుంగ కుమార్, అజయ్, కుళ్ళ నర్సింహులు, సిద్దులు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో యూరియా పంపిణీ

**ఏవో బి .రాజు**

**మునగాల, సెప్టెంబర్ 11 ,ప్రభాతవార్త:**



రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా సహకార సంఘం పరిధిలోని గ్రామాల్లోనే యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు మండల వ్యవసాయ అధికారి బుంగ. రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల సహకార సంఘం పరిధిలోని రైతులకు నేటి నుండి గ్రామాల వారీగా యూరియా పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రము లో భాగంగా శుక్రవారం బరాఖత్ గూడెం గ్రామ రైతులకు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో యూరియా కట్టలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.యూరియా కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జీరాక్స్ తీసుకొని రావాలని ఆయన తెలిపారు, వచ్చే యూరియా ఇప్పుడు లోడ్ మునగాల గ్రామం రైతులకు ,కృష్ణానగర్ గ్రామం రైతులకు నారాయణ గూడెం గ్రామం రైతులకు ఒక రోజు చొప్పున ఇదే పద్ధతిలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గ్రామాల వారీగా యూరియా పంపిణీ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ శాఖ అధికార యంత్రంగానికి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## రాజీ మార్గమే,రాజ మార్గం.రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.

జిల్లా ఎస్పీ కె. నరసింహ.

సూర్యాపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



రాజీ పడడానికి అవకాశం ఉన్నఅన్నికేసుల్లో కక్షి దారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో,జరిగినతప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే,రాజమార్గం కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ ,మాట్లాడుతూ.క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్ అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని,అనవసరగొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను,ఇబ్బందులపాలు చేసుకోకూడదని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షి దారులు రాజీ పడుటకు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

## ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ ముందు ఉంటుంది

సూర్యాపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ ముందు ఉంటుందని సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ అన్నారు. సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,గృహహింస కేసుల గురించి మహిళలకు అవగాహన కల్పించి భార్యకు భర్త నుండి కల్పించే భరణం గురుంచి వివరించారు. జిల్లాలో మహిళ లేనిదే జీవం లేదని ఎంతో ఓర్పు సహనం కలిగి ఉంటారని అలాంటి మహిళలు ఎంతో వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి మాట్లాడుతూ సృష్టిలో మహిళల పాత్ర చాలా కీలకం అని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు మహిళల రక్షణకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చారని 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు జోలికి పోతే పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు విదిస్తుంది అని పెళ్ళైన తర్వాత అత్త ఇంటి నుండి భర్త నుండి వేధింపులు ఉంటే గృహహింస చట్టాలను తెచ్చారని అదేవిదంగా మహిళలు పనిచేసే చోట ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పనిచేసుకోవాలని పని ప్రదేశాలలో ఎలాంటి లైంగిక వేధింపులు జరగకుండా ఉండాలని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం తీసుకొచ్చారని ఇలా అనేక రకాలుగా మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకొని,ఉపయోగించుకోవడం కోసమే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి వెంకటరత్నం, బి ప్రవీణ్ కుమార్,పెండం వాణి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి,వినోద్, డి ఎల్ ఎస్ ఏ మెంబర్స్ మధు, వెంకటేశ్వరరావు, సందీప్, మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని భవ్య, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

సంస్థాన్నారాయణపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



నేటి యువత చేనేత రంగంలో వస్తున్న సరికొత్త ఆలోచన, డిజైన్లతో నూతన వస్త్రాలను తయారు చేసి ఆర్థిక ప్రగతి సాధించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్రావు అన్నారు. బుధవారం నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్, గూడ పవన్లతో పాటు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందుకున్న కొలను శంకర్లను వారి ఇండ్లకు వెళ్లి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన డిజైన్లు, రంగులతో వస్త్రాలను తయారు చేయాలన్నారు. పుట్టపాక గ్రామానికి చేనేత రంగంలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్రెడ్డి, డిఓ రాజేశ్వర్రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్కుమార్, సిడిపిఓ రమాకాంత్, మాజీ సర్పంచు భాస్కర్,పద్మశ్రీ గజం గోవర్ధన్, చేనేత రంగాలకు చెందిన ప్రతినిధులు తదితరులున్నారు.

## గీత కార్మికుడి ప్రాణాలను కాపాడిన కార్మికులను అభినందించిన జాయింట్ కలెక్టర్ భాస్కర్రావు

సంస్థాన్నారాయణపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన గీత కార్మికుని సహసోపేతంగా తోటి గీత కార్మికులు ప్రాణాలను లెక్క చేయకుండా ప్రాణాపాయం నుంచి కాపాటం అభినందనీయమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్రావు అన్నారు. ఇటీవల జనగాం గ్రామంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుంచి మోకు జారి కింద పడిపోతున్న సంఘటనను చూసి తోటి కార్మికులు హుటా హుటీని తాటిచెట్టు ఎక్కి ప్రాణాలను రక్షించిన గీత కార్మికులను గురువారం ఆయన అభినందిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. వారి ధైర్య సహసాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్కుమార్, ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్, ఎస్ఐ శంకర్, ఆర్ఐ జుబేర్, పంచాయతీ కార్యదర్శులు సత్యం, కృష్ణ తదితరులున్నారు.

# సూర్యాపేట వార్త



## యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

పట్టాదారు పాస్ పుస్తకం చూపిస్తేనే యూరియా టోకెన్లు

.తుంగతుర్తి ఏ డి ఏ రమేష్ బాబు

తుంగతుర్తి. సెప్టెంబర్ 11. ప్రభాతవా



యూరియా పంపిణీ గురించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు .గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూప్రతి రైతు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు ఆధార్ కార్డు ఉంటేనే యూరియా కు సంబంధించిన టోకెన్లు ఇస్తామని అన్నారు. ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది ఆధార్ కార్డులు చూపించి యూరియా బస్తాలు తీసుకుని వెళ్లడం వల్ల అక్రమాలకు వీలు కలుగుతుందని అన్నారు. దీని నివారించడం కోసమే ప్రతి రైతు తమ ఒరిజినల్ పట్టాదారు పాస్ పుస్తకం లేక జిరాక్స్ పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు తో రావాలని అన్నారు. దీనివల్ల యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని త్వరలో రైతులకు సరిపడే యూరియా అందుబాటులోకి తెచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

మోతె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త..



వినాయక నిమజ్జనం సందర్భంగా అనుమతి లేకుండా డిజె నడిపిన వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 8న మండలము లోని రావిపహాడ్ గ్రామంలో అనుమతి లేకుండా డీజే పెట్టినందుకు నిర్వాహకుడు పులుగుజ్జు కార్తీక్, విగ్రహ ఆర్గనైజర్ కోడి మహేష్ పై కేసు నమోదు చేసి డీజే సెట్, వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించమన్నారు .ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ అజయ్కుమార్ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా డీజే లు పెట్టి శబ్ద కాలుష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు జరిగే సురవరం సంస్మరణ సభను విజయవంతం చేయాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

పట్టణంలోని లింగభసవ గార్డెన్స్ లో ఈనెల 12వ తేదీన జరిగే సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సురవరం అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ పట్టణంలో గురువారం జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సురవరం 2సార్లు ఎంపీ గా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా చట్టసభలో, ప్రజాక్షేత్రంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని, పార్లమెంట్ లో అనేక చట్టాల రూపకల్పనలో సురవరం క్రియాశీలక పాత్ర పోశించారని అన్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొంటారని శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, టంగుటూరు రాములు, కాకి పాండు, దాసరి అంజయ్య, బద్దుల సుధాకర్, నీళ్ల బిక్షపతి, సింగపంగ బుచ్చయ్య, కె కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి

ఇల్లంతకుంట,ప్రభాతవా

మండల రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని మొక్కజొన్న పరిశోధన స్థానం హైదరాబాద్ మరియు తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి, ముస్కాన్ పేటలో రైతులు వేసిన మొక్క జొన్న పంటలను గురువారం పరిశీలించారు.ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగులో రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేశారు.పంటకు వచ్చే కత్తెర పురుగు నివారణకు క్లోరాంత్రానిప్రోల్ 0.3 మి .లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.అదే విధంగా నత్రజని మరియు పొటాష్ ఎరువులని సిఫారసు మేరకు తప్పకుండా పూతదశలో కూడా వేసుకొని అధిక



దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు సుశీల,భద్రూ,అనూష, శ్రావణి మరియు జిల్లా తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ హరికృష్ణ,ఏవో సురేష్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## సాయుధ విప్లవాల గడ్డ గాలిపెల్లి



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట విప్లవానికి గాలిపెల్లి గ్రామం పెట్టింది పేరు అని సీపీఐ జాతీయ వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. వారోత్సవాలలో భాగంగా గాలిపెల్లి ముద్దుబిడ్డ మాజీ పార్లమెంట్,శాసన సభ్యులు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్థూపాలకు గురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మంద అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎల్లారెడ్డి ముందు వరుసలో నిలిచారన్నారు.మాతృ భాష కోసం,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి,మట్టి మనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం. “బాంచన్ దొర కాల్మొక్త” అన్న వెట్టి మనిషి “దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో” అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాట పటిమ అన్నారు. హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగీర్దార్లు,భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులేనని, నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం జరిగిందన్నారు. ప్రఖ్యాత జర్నలిస్టు షోయబుల్లా ఖాన్‌ను హైదరాబాద్ నడిబజారులో రజాకార్లు క్రూరంగా చంపారని గుర్తు చేశారు.ఈనాటి ఖమ్మం జిల్లా ఆనాటి వరంగల్ జిల్లాలో రజబ్ ఆలి లాంటి యోధులు నిజాం రాచరికానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని కొనియాడారు.సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావినారాయణరెడ్డి,బద్ధం ఎల్లారెడ్డి,మఖ్దూంమోహినుద్దీన్‌ల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఒకే చోట ఏర్పాటు చేయాలని,దొడ్డి కొమరయ్య, షేక్ బంధగీ,బొమ్మగాని ధర్మభిక్షం,చాకలి ఐలమ్మ లాంటి వీరుల విగ్రహాలను ముఖ్య కూడల్లలో అలాగే మండల కేంద్రంలో బద్దం ఎల్లరెడ్డి గారి విగ్రహం ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గుంటి వేణు,కేవీ అనుసూర్య,కడారీ రాములు,మీసం లక్ష్మణ్ ,మండల కార్యదర్శి తిపిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు సావనపల్లి మల్లేశం,భూమిరెడ్డి,పెండల అధిత్య,బండారి చందు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారానికి ఓటింగ్‌తో అభిప్రాయ సేకర కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు

సిఐటియుఎస్‌సిఇయూ ఏరియా సెక్రటరీ కుంట ప్రవీణ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు సొంతింటి కల సాకారానికి ఓటింగ్‌తో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సంస్థ వ్యాప్తంగా సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సిఇయు) ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ఇందులో భాగంగా ఆర్జీ 2 ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద యూనియన్ ఆర్జీ 2 సెక్రటరీ కుంట ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల కార్మికులు మహిళా ఉద్యోగులు, రెస్ట్‌లో ఉన్న కార్మికులు కూడా వచ్చి ఓటు వేయడం జరిగిందని, సిఐటియు చేస్తున్న బ్యాలెట్ ఓటింగ్ పోరాటాలను విచ్ఛిన్నం చేయడం కోసం కొన్ని కార్మిక సంఘాలు, యాజమాన్యం శతవిధాలుగా ప్రయత్నించినప్పటికీ మైన్స్ మీద బ్యాలెట్ బాక్సులు పెట్టనివ్వకుండా ఇబ్బంది పెట్టినా కూడా బ్యాలెట్ బాక్సులు గేట్ బయట పెట్టిన కార్మికులు స్వచ్ఛందంగా, ఉత్సాహంగా అభిప్రాయ సేకరణ ఓటింగ్‌లో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12న కూడా ఈ కార్యక్రమం ఉంటుందని, మొదటి రోజు పాల్గొనని వారు, రెండవ రోజు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఫిట్ సెక్రటరీలు సారంగం, శ్రావణ్, వినేష్, రాజేందర్, శివకుమార్, సాంబరావు, భూమయ్య, లక్ష్మీ మ్రరాజం,తిరుపతి, ప్రేమ్ కుమార్, శ్రీహరి, ప్రశాంత్, రాజేష్, వినయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పోచమ్మ భర్త పేరు మైసయ్య 110 సంవత్సరాలు పోచమ్మకు ఐదుగురు బిడ్డలు ఐదుగురు కొడుకులు 110 సంవత్సరాలు నిండిన పోచమ్మను మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అంజయ్య, తాళ్లపల్లి దుర్గయ్య, తాళ్లపల్లి రామస్వామి, గాజుల సమ్మయ్య, మహేందర్, శంకర్,రాజు, స్వామి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## వృత్తి శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో 2024!!25లో ఖాధీ గ్రామోద్యోగ మహో విద్యాలయ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన 18 వృత్తి శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన మహిళలకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో గురువారం పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై పరీక్షల పత్రాలను అభ్యర్థులకు అందజేసి, పరీక్షలను ప్రారంభించారు. ఈ పరీక్షలకు 581 మందికి గాను 403 మంది హాజరై పరీక్షలు వ్రాశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి అందించే వృత్తి శిక్షణలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించి స్వంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. పరీక్షలు వ్రాసిన వారికి త్వరలో సర్టిఫికేట్స్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీమతి శిరీష, ఖాధీ గ్రామోద్యోగ మహ విద్యాలయ కోఆర్డినేటర్ డి.శివకుమార్, సేవ సమితి కోఆర్డినేటర్ మేడి తిరుపతి తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అసంతృప్తితో ఉన్నారు

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త):

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత...వ్యవసాయ రంగంపై తీవ్రంగా ప్రభావితంకానోందని.భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జుబ్బూరు రమేష్ పేర్కొన్నారు.

## టీజీపీఎస్సీ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని సబ్బని హరీష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గాంధీ చౌక్ లో టీజీపీఎస్ దిష్టిబొమ్మ బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో సబ్బని హరీష్ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్టు డివిజన్ బెంచికి సుప్రీంకోర్టుకు వెళ్ళవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు .కొత్త కమిషన్ ఏర్పాటు చేసిన తర్వాతనే గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయాలి అన్నారు.బీసీ విద్యార్థులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఉద్దేశం నియామకాల ప్రక్రియ చేపట్టాలి ప్రజా ఫలనా అని మాట్లాడుతున్న కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులపై నిరుద్యోగులపై తీవ్రమైన నిర్బంధాన్ని విధిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలనీ ఓ బీ సి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆడిచర్ల రాజు పిలుపునిచ్చారు.అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రములో గురువారం జరిగిన సమావేశములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సేవ పక్షం2025 మండల కన్వీనర్ మేకల మల్లేశం,మండల కో కన్వీనర్ కొలనూరు ముత్తవ్వ, గైని శ్రీనివాస్,మామిడి హరీష్,బత్తిని స్వామి,గుంటి మహేష్,చింతలపల్లి శ్రీనివాస్,అశోక్,లంకోజు చంద్రం, పినికాశి అనిల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,చక్రాల కార్తీక్,పయ్యావుల బాలయ్య పాల్గొన్నారు.

## సర్టిఫికేట్స్ ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సిఎస్ఆర్‌లో భాగంగా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణను ఆర్జీ 1లోని టిటిఎస్‌లో ఇచ్చారు. ఇందులో శిక్షణ పొందిన 51 మంది నిరుద్యోగ యువకులకు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ గురువారం సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డి జిఎం వెంకట్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరి ఆరెల్లి పోశం, ఏజంట్ ఎల్.రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, టిటిసి మేనేజర్ అశోక్ కుమార్, జివిటిసి మేనేజర్ దినిల్ కుమార్, వోల్వో సంస్థ అధికారులు హరిబాబు, సుహాన్ తదితరులున్నారు.



# నేడు తొర్రూర్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి

సెప్టెంబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తెలంగాణ సాయుధ పోరాటం లో ఓంకార్ పాత్ర అనే అంశంపై తొర్రూర్ తిరుమల గార్డెన్ లో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకొని ఎం సి పి ఐ (యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నేత స్వాతంత్ర సమరయోధుడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర సదస్సును తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ రాష్ట్ర సదస్సుకు వివిధ వామపక్ష కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజి రెడ్డి, చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాస రావు,పార్టీ సభ్యులు సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెదురు, మునగ, చేపలపెంపకంపై అవగాహ

ములకలపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

:వెదురు, మునగ మొక్కల పెంపకంతో పాటు చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్, డీఆర్డీఏ పీడీ విద్యాచందన అన్నారు. గురువారం మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీలో పర్యటించిన ఆమె గ్రామంలో ఈజీఎస్ + ఆధ్వర్యంలో వెదురు మొక్కలను నాటారు. అనంతరం మునగ మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడి చేతివాటం

మిడ్ డే మిల్స్ లో కార్మికుల వేతనం పై కన్నేసిన ఉపాధ్యాయుడు

రాయపర్తి, ప్రభాతవార్త సెప్టెంబరు 11

ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేతివాటం ప్రదర్శించి మధ్యాహ్న భోజన నిర్వాహకుల నుంచి డబ్బులు తీసుకున్న ఘటన చోటు చేసుకుంది. గుమడవెల్లి వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుడు రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు విడుదల చేసింది. పాఠశాలలో భోజనం వండుతున్న కార్మికుల అకౌం ట్ లో రూ.41 వేలు జమ అయ్యాయి. విషయం తెలుసుకున్న సదరు ఉపాధ్యాయుడు మధ్యాహ్న భోజన కార్మికులను పిలిచి మీకు ఎంత డబ్బులు వచ్చాయి, ఇప్పుడు ఎంత ఉన్నాయని ఆరా తీశారు. కార్మికులు రూ.20 వేలు ఖర్చు అయ్యాయని, మరో రూ.21 వేలు ఉన్నట్లు వివరిం చారు. పై అధికారులు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పి కార్మికుల నుంచి రూ.20 వేల 500 తీసుకున్నారు. కార్మికురాలు మరొకరికి చెప్పగా ఆమె ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల భగవాన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ను డబ్బుల విషయంపై అడుగగా అలాంటి విషయం తన దృష్టికి రాలేదని చెప్పాడు. డబ్బుల విషయం అందరికి తెలియడంతో ఉ పాధ్యాయుడు గుమడవెల్లి వెంకటేశ్వర్లు మొఖం చాటేశాడు. డబ్బులు తీసుకున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల జీతం తీసుకునే ఉపాధ్యాయుడు ఇలా కార్మికుల పొట్ట కొట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## టిమ్ డ్రైవర్స్ పై పెంచిన భారం తగ్గించండి

భద్రాచలం లో జరుగుతున్న ఆందోళన ను పరిష్కరించండిటి జి ఎస్ ఆర్ టి సి యాజమాన్యం

కు ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

సెప్టెంబర్ 11, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్

:భద్రాచలం డిపోలో టీమ్ సర్వీస్ లలో పెంచిన పని భారం తగ్గించాలని, చట్టం ప్రకారం డ్యూటీ లు సవరించాలని తదితర డిమాండ్స్ పై టిమ్ డ్రైవర్స్ డ్యూటీ కి వెళ్లకుండా ఉన్నారని, 3 రోజులు కావస్తున్నా ఆర్టీసీ అధికారులు స్పందించక పోవడం అన్యాయం అని, తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించి ఆందోళన విరమింప చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, వి ఎస్ రావు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సమస్య పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడ్డ టిమ్ డ్రైవర్స్ కు మరియు సెప్టెంబర్ 11 న ఎర్ర బ్యాడ్జెస్ పెట్టుకొని విధులు నిర్వహించి పోరాటం లో ఉన్న వారికి మద్దతు తెలియ చేసిన కార్మికులకు అభినందనలు తెలియచేస్తున్నది అని అన్నారు. నిజానికి ఇంతకు ముందు బీహెచ్ఈఎల్ వరకు తిరిగే సర్వీస్ లను ఎం జి బి ఎస్ వరకు కుదించి 2024 నవంబర్ లోనే మస్టర్ లను తగ్గించారు. దానికి వ్యతిరేకంగా ఆనాడు కార్మికులు ఆందోళన చేయడం తో పాటు, బీహెచ్ఈఎల్ వరకు సర్వీస్ లను నడిపించాలని కోరుతూ ప్రజలు, సిఐటియు లాంటి కార్మిక సంఘాలు కూడా ఆందోళన చేసారు. ఫలితంగా వాటి అమలును నిలిపి వేశారు.డిపో మేనేజర్ కు హైదరాబాద్ బస్ భవన్ కు ట్రాన్సుర్ అయి త్వరలో రిలీవ్ అయే సమయం లో ప్రతిష్ట కు పోయి వాటిని అమలు లోకి తెచ్చారు. కార్మికులు చేయగలుగుతారా లేదా అనే దానిని పట్టించుకోకుండా విపరీతంగా సర్వీస్ కిలోమీటర్లు పెంచడం వంటివి చేయడం తో కార్మికులు డ్యూటీ చేయలేని పరిస్థితిని వల్ల ఈరోజు న విధులకు హాజరు కాకుండా పోరాటం లో ఉన్నారు. ఆందోళన విస్తరించక ముందే రీజియన్ స్థాయి అధికారులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించి, ఆందోళన విరమింప చేయాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు.

## కర్ణాటక శాసన మండలిలో విశాఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారం

- హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు..

..రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 11కర్ణాటక మాజీ మంత్రివర్యులు లేట్ బేగనే రామయ్య గారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కర్ణాటక శాసన మండలిలో కొత్త సభ్యురాలిగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ !! పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు హాజరయ్యారు..ఈ కార్యక్రమం గురువారం ఉదయం విధాన సౌధలోని బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగింది. ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కర్ణాటక శాసన మండలిలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం కాంగ్రెస్ పార్టీకి బలాన్నిచ్చే దిశగా, అలాగే ఎన్ఆర్ఐలతో




రాష్ట్రానికి ఉన్న అనుబంధాన్ని మరింతగా బలపరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు..ప్రమాణ స్వీకార వేడుకకు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరతి కృష్ణకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్లో ప్రజాసేవలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షి ంచారు..ఈ కార్యక్రమానికి లేట్ బేగనే రామయ్య

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 11.



డిఆర్డిఎ పిడి , డిఆర్డి ఓ రామ్ రెడ్డి రాయపర్తి సెప్టెంబర్ 11:మండలం లో ఐకేపీ సెర్ప్ కార్యక్రమాలు రాయపర్తి మండల కేంద్రం లో పెట్రోల్ బంక్ స్థలానికి , రూరల్ మార్ట్ ,రాయపర్తి సోలార్ ప్రాజెక్ట్ మొరిపిరాల స్థల లను డిఆర్డిఎ పి డి డిఆర్డి ఓ రామ్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడిసనల్ డిఆర్డిఒ రేణుక దేవి డీపీఎం దాసు, అనిల్ గార్లు ఏపీఎం రవీందర్ సీసీ స్వామి యాదగిరి సమ్మయ్య పావని ఎమ్మెస్ అధ్యక్షురాలు నీరజ, కార్యదర్శి రేష్మ, వివో ఏ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి

సెప్టెంబర్11 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)

63వ డివిజన్లోని కృష్ణ కాలనీలో సిసి రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కృష్ణానగర్ కాలనీవాసులు సిసి రోడ్లు లేక వాటర్ పైప్లైన్ లేక నానా ఇబ్బందులు పడ్డారు ఈ సమాచారం కార్పొరేటర్ ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సిసి రోడ్లను మంజూరు చేశారు డివిజన్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నంది నూరి కుమార్ స్వామి క్రాంతి భరద్వాజ్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు



## రౌడీ షీటర్లు సతప్రవర్తనతో మెలగాలి

ఎస్.హెచ్.ఓ, పుల్యాల.కిషన్



సెప్టెంబర్11 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను మడికొండ పోలీస్ స్టేషన్ కు పిలవడం జరిగింది.ఈ సందర్భంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచన మేరకు రౌడీ షీటర్లను ప్రతి నెల క్రమం తప్పకుండ విధిగా స్టేషన్ కు హాజరు కావాలని సూచించారు.అంతే కాకుండా వారి జీవన స్థితి గతులను వారి ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా రౌడీ షీటర్లు వారి నేర ప్రవృత్తిని విడనాడాలని ఎటువంటి నేరాలకు సంబంధించిన చర్యలలో పాల్గొనకూడదని ఎవరైనా నేరాలలో పాల్గొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమం స్థానిక పోలీస్ సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ను వినియోగించుకోండి

ధర్మసాగర్ సెప్టెంబర్ 11 ( ప్రభాతవార్త)



:జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్ ) ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం కొరకు వితంతువులు తహసిల్దార్ కార్యాలయము ధర్మసాగర్ లో దరఖాస్తు చేసుకోవాలని ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం 2023 జనవరి 1నుండి, భర్త వయస్సు 21నుండి 60 సంవత్సరాలు,రేషన్ కార్డు,ఫ్యామిలీ మెంబెర్స్ సర్టిఫికెట్,ఆదాయ ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డులు భర్త భార్య ఇద్దరివి,బ్యాంకు అకౌంట్ (వితంతువుది) ధ్రువపత్రాలతో తహాసిల్దార్ కార్యాలయము ధర్మసాగర్ లో దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కార్యాలయం నుండి దరఖాస్తులను సిబ్బంది పరిశీలించి దానిని జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తారని పూర్తి వివరణ అనంతరము లబ్ధిదారులకు 20వేల రూపాయలు ఖాతాలోకి డబ్బులు జమ చేస్తారని ఇంత చక్కటి పథకాన్ని గ్రామంలోని వితంతు లబ్ధిదారులు వినియోగించుకుని ఆర్థిక భారం నుండి దూరమవ్వాలని కోరారు.

# బీసీ బిల్లును ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ దే

దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు పోచంపల్లి మినీ ట్యాంక్ బండ్ రుద్రవెల్లిజూలూరు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేస్తాం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)



దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ బిల్లును ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీసీ బిల్లును ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతమని, గ్రామీణ ప్రాంతాలలో బీసీలు రాజ్యాధికారం చేపట్టాలని అన్నారు. బీసీ బిల్లు కారణంగా ఎన్నికలకు కొంత సమయం పట్టొచ్చు అని అన్నారు. పోచంపల్లి చారిత్రాత్మక ప్రాంతమని చేనేత రంగంలో ఎంత ప్రసిద్ధి చెందిందో వ్యవసాయ రంగంలో కూడా అంతే ప్రాముఖ్యత సంచరించుకుందని అన్నారు. త్వరలో పోచంపల్లి పెద్ద చెరువు మినీ ట్యాంక్ పనులు, జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర్య సమపర్జ న లో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి లేదని, దానికి మతం రంగు పూసి నాటి చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్న హిందుత్వ పార్టీలను నమ్మకుండా నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖపార్టీ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు పెత్తందారులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం చేశారన్నారు. ఎంతో మంది ముస్లిం నాయకులు నాయకత్వం నుంచి ప్రాణాలు పోగొట్టుకున్నారని. నాడు పీడిత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని.ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారన్నారు.నాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచేందుకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండానే భవిష్యత్ ప్రత్యామ్నాయమన్నారు. అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని, అందుకు ప్రపంచ శాంతి కొరకు పోరాడే ఎర్రజెండా అయితే ప్రజలు చూస్తున్నారన్నారు. ఈనెల 17న నల్గొండలో వారోత్స వాల సభ నిర్వహిస్తున్నామని.ఈ సభకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నందున పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు పార్టీ అగ్ర నేతలకు ఘనంగా స్వాగతం పలికారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం, నల్గొండ జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హా సం, బండా శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, సీతారాములు, వరలక్ష్మి, వినోద్ నాయక్, జగదీష్ చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, పాండు తదితరులున్నారు.

## గర్భిణీ స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

నల్గొండ రూరల్ సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):



నల్గొండ మండలం రాములబండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హైరిస్క్ ఏఎన్సి కేసులు, కుక్క కాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఈడిడీ క్యాలెండర్, ఆసుపత్రిలో మందుల అందుబాటు, మలేరియా, డెంగ్యూ పరీక్షల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ జమీర్ తో మాట్లాడుతూ.. హైరిస్క్ గర్భిణీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వారికి వైద్య సేవలు అందించాలని చెప్పారు.ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రికి వస్తున్న జ్వరం కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సి లో అందుబాటులో ఉన్న మందులు, ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణ లో పరిశుభ్రతను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పాజిపేటలో ఉన్న చందుపట్ల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):



విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయణం భాద్రపదము కృష్ణ పక్షములు వర్ష ఋతువు చవితి గురువారము వేకువ జామున అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవతో ప్రారంభమై నిత్యారాధన నిమిత్తం వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి అలంకార ప్రియుడైన స్వామి వారికి మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించి,సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండాలని స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వామివారి నిత్యాన్నప్రసాద వితరణలో భాగంగా మూడువేల మంది భక్తులు స్వీకరించినట్లు సమాచారం.

## పుట్టిన రోజు వేడుకల్లో ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి

మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి



చౌటుప్పల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త

పుట్టిన రోజున ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం చౌటుప్పల్‌లోని వర్గదాటి చెరువు కట్టపై నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టిన రోజు సందర్భంగా నివాసాల మధ్య, ప్రభుత్వ స్థలాల్లో, రోడ్ల వెంట విరివిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ వన మహోత్సవంలో ట్రినిటీ స్కూల్ విద్యార్థులు, మెస్మా విభాగం నాయకుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమాన్ ప్రసాద్, టిఎంసి కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు ఆఫీసర్ కె.రామ్‌నారాయణమూర్తి, బిల్ కలెక్టర్ బాలరాజు, భాస్కర్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

చింతపల్లి,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మనం బడిలో రోజూ జాతీయ గీతాలాపన చేస్తూ ఉండటం చూసి ఉంటాం.కానీ రోజూ ఓ గ్రామంలో జాతీయ గీతాలాపన చేయడం ఎప్పుడైనా చూసి ఉంటారా…గత రెండు నెలలుగా ప్రతిరోజూ జాతీయగీతాలాప చేస్తుంది ఓ గ్రామం.ఇంతకీ ఆ గ్రామం ఎక్కడ ఉంది..? అసలు దాని కథ ఏదో ఓ లుక్కేయండి…నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలో నాగార్జున సాగర్- హైదరాబాద్ రాష్ట్ర రహదారిపై ఒక ఒక నిముషంపాటు జాతీయ భావం పెంపొందించేందుకు జాతీయ గీతాలాపన నిర్వహిస్తున్నారు.జాతీయ గీతాలాపన కార్యక్రమం గత రెండు నెలలుగా ప్రతిరోజూ దేశభక్తికి స్ఫూర్తిగా చింతపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన సామూహిక గీతాలాపన కార్యక్రమం ప్రతిరోజూ అంబేద్కర్,గాంధీ చౌరస్తాలో కొనసాగుతూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది.అదేవిదంగా గురువారం మహాత్మాగాంధీజీ విగ్రహంవద్ద నిత్యం రెపరెపలాడే జాతీయ జెండాను ఏర్పాటు చేసి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా చింతపల్లి ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు వందల ఆంజనేయులు మాట్లాడుతూ నేటి యువతరానికి క్రమశిక్షణ లోపించింది కనుక యువత డ్రగ్స్,చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా నేటి బాలలే రేపటిపౌరుల్లా ఎదగాలంటేఈ జాతీయగీతాలాపన ఎంతో ఉపయోగపడుతుందని,యువతను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్,గాంధీ చౌరస్తాలలో నిత్య జాతీయ గీతాలాపన చేయడం,ఇదికదా దేశభక్తి అని గ్రామస్థులు అభినందించారు.ఇదే స్ఫూర్తి జిల్లా అంతా విస్తరించి ఆచరణలోకి రావాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్,చెల్లపల్లి ప్రసాద్,దాచేపల్లి మధు,ఆగీరు రవి,ఆగీరు శ్రీనివాస్,ఆగీరు నరేందర్,కొమిరిశెట్టి వినోద్,నాళ్ల శివ,బచ్చు సురేష్,తేరటుపల్లి కిషోర్,కుంచకూరి రాము,వీరమళ్ల యాదయ్య,నీలా వెంకన్న,పూరె శ్రీనివాస్,వంగాల రమేష్,తేరటుపల్లి గురునాథం,విక్రమ్‌సింఘ్,వెన్నం శేఖర్,కొప్పుల శ్రీనివాస్,మల్లారెడ్డి,సరాబు వెంకటయ్య,ఆగుతోట జంగయ్య,సిద్దె క్రిష్ణయ్య,ముంతాజ్,తదితరులు పాల్గొన్నారు.

